Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 4 సంచిక : 141
పేజీలు - 8 వెల-రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

బుధవారం 22, నవంబర్-2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## బిఆర్ఎస్ అన్నం పెడితే... కాంగ్రెస్ సున్నం పెడ్తది


2లో..

# సీతారామ ప్రాజెక్టుతో వజ్రపు తునకలా ఖమ్మం జిల్లా

- ప్రాజెక్టు కింద నీళ్లు పారితే గతంలో పన్ను వసూలు
- బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక పన్నులు రద్దు చేశాం
- 3650 కుటుంబాలకు పోడు భూముల పట్టాలు పంపిణీ
- తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చాం
- వైరా ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్



**వైరా,నవంబర్21 :** వైరా ప్రాజెక్టు కింద నీళ్లు పారితే గతంలో పన్నులు వసూలు చేశారు.. కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక పన్నులు రద్దు చేశామని బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ గుర్తు చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వైరా నియోజకవర్గంలో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభ లో కేసీఆర్ పాల్గొని.. ప్రసంగించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి పనులను వైరా సభకు విచ్చేసిన ప్రజలకు వివరించారు. పోడు భూముల పంపిణీ కింద 3650 కుటుంబాలకు 7140 ఎకరాలకు పట్టాలు ఇచ్చామని సీఎం కేసీఆర్ తెలిపారు. ఈ పోడు భూములు ఇవ్వడంతో పాటు వారికి రైతుబంధు అమలు చేశామన్నారు. అలాగే పోడు భూములకు సంబంధించి పోలీసు కేసులను ఎత్తివేశామని వివరించారు. మరోవైపు 3,659 తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చామని.. వీటిలో వైరాలో 45 తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చామన్నారు. రైతులకు 3 గంటల విద్యుత్ చాలని కాంగ్రెస్ నేతలు అంటున్నారని మండిపడ్డారు. మూడు గంటల విద్యుత్ ఇస్తే పొలానికి సరిపడా నీళ్లు ఎలా పారుతాయని సభకు వచ్చిన ప్రజలను సీఎం కేసీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ నాయకులు రైతులకు 10 హెచ్‌పీ మోటార్లు పెట్టుకోవాలని సూచిస్తున్నారని విమర్శించారు. ఇప్పుడు తెలంగాణలో 30 లక్షల పంపు సెట్లు ఉన్నాయి.. 30 లక్షల పంపు సెట్లకు ఇలా వేస్తే రూ.30 వేల కోట్లు కావాలని అన్నారు. ఆ 10 హెచ్‌పీ పంపు సెట్లను పెడితే రైతులకు ఆ డబ్బులు ఎవరు ఇవ్వాలన్నారు. పల్లెల పరిస్థితి కాంగ్రెస్ పాలన ఎట్లా ఉండే.. ఇప్పుడు ఎట్లా ఉండే ఎన్ని మార్పులు వచ్చాయి. ఇవన్నీ మీరు గమనించాలి. వైరా గ్రామ పంచాయతీగా ఉండేది.. దీనిని మున్సిపాలిటీ చేసుకున్నాము. వైరాలో భయంకరమైన కరవు ఉంది. కాంగ్రెస్ వస్తే ఇందిరమ్మ రాజ్యం తీసుకుని వస్తామని అన్నారు. ఎందుకు ఆ ప్రభుత్వం. పోడు భూములు ఇచ్చి రైతుబంధు ఇచ్చాము. కాంగ్రెస్ గెలిస్తే వైకుంఠపాళిలో పెద్దపాము మింగినట్లే. ఈ నోట్ల కట్టల ఆసాములకు కోట్లు విలువ చేసే ఓటుతోనే బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ తొమ్మిదేళ్లలో వ్యవసాయ రంగాన్ని మంచిగా అభివృద్ధి చేసుకున్నామని.. అందుకే రాష్ట్రంలో 3 కోట్ల టన్నుల ధాన్యం పండుతోందని సీఎం కేసీఆర్ హర్షించారు.

సీతారామ ప్రాజెక్టు పూర్తయితే ధాన్యం ఉత్పత్తి 4 కోట్ల టన్నులకు చేరుతుందని చెప్పారు. దేశానికి అన్నం పెట్టే స్థితికి తెలంగాణ చేరుతుందని ఆనందం వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ కింద నీళ్లు ఇస్తేనే ఓటు వేయాలని ప్రజలకు చెప్పామని.. ఐదేళ్లలో మిషన్ భగీరథ పూర్తి చేస్తామని చెప్పి నిరూపించామన్నారు. సీతారామ ప్రాజెక్టు( పూర్తయితే పంటలకు ఢోకా ఉండదని పేర్కొన్నారు. ప్రాజెక్టు ద్వారా మరో 30 వేల ఎకరాలకు నీళ్లు పారిస్తామని.. అప్పుడు ఖమ్మం జిల్లా వజ్రపు తునకలా మారుతుందని తెలిపారు. నోట్ల కట్టల ఆసాములకు కోట్ల విలువ చేసే ఓటుతోనే బుద్ధి చెప్పాలని సీఎం కేసీఆర్ కోరారు.

# పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారు



- రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన ఘనత కేసీఆర్‌దే
- అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీలు అమలు చేస్తాం
- టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**వనపర్తి,నవంబర్21 :** బంగారు తెలంగాణ చేస్తానని చెప్పి.. రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అప్పులపాలు చేశారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. వనపర్తి జిల్లాలోని విజయభేరి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రేవంత్.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారని.. బీఆర్ఎస్ పాలనపై నిప్పులు చెరిగారు. బంగారు తెలంగాణ చేస్తానని చెప్పి.. రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ అప్పులపాలు చేశారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన విజయ భేరి సభలో ఆయన పాల్గొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 6 గ్యారెంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ పాలనలో అన్నదాతలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారన్న రేవంత్.. రైతన్నకు భరోసా కాంగ్రెస్సేనని వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో హస్తం పార్టీకి మిగతా 3లో..

# కేసీఆర్ తలకిందులుగా తపస్సు చేసినా నన్ను ఓడించలేరు

### సీఎల్పీ నేత భట్టి విక్రమార్క



**హైదరాబాద్,నవంబర్21 :** తెలంగాణలో రాజకీ యాలు వేడెక్కుతున్నా యి. ఎన్నికల వేళ ఒకరిపైఒకరి నేతలు విమర్శనాస్త్రాలు సంధించుకుం టున్నారు. అయితే.. ఎన్నికల ప్రచా రంలో పాల్గొన్న బీఆర్ఎస్ అధినేతే, సీఎం కేసీఆర్ సీఎల్పీ నేత భట్టి విక్ర మార్క గెలవరంటూ వ్యాఖ్య లు చేశారు. కేసీఆర్ కామెంట్లకు భట్టి కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కేసీఆర్ అనే ఓ బండ రాయిని.. రత్నం అనుకుని పదేళ్లు నెత్తిన పెట్టుకున్నారని, ఇప్పుడు తెలంగాణ ప్రజలకు స్పష్టత వచ్చిందన్నారు. రాయేదో రత్నమేదో తెలంగాణ ప్రజలకు తెలుసు అని, మధిర రత్నాన్ని హైదరాబాదులో పెడతారన్నారు. కేసీఆర్ తలకిందులుగా తపస్సు చేసినా నన్ను ఓడించడం లేరని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ఇప్పుడే కాదు.. గతంలోనూ నన్ను ఓడించాలని కేసీఆర్ ఇలాగే ప్రయత్నించారు.. కానీ సఫలం కాలేకపోయారని, కాంగ్రెస్ పార్టీకి కేవలం 20 సీట్లే వస్తాయని కేసీఆర్ భావిస్తే.. కాకిలా ఎందుకు తిరుగుతున్నారన్నారు భట్టి విక్రమార్క. అంతేకాకుండా..'నన్ను మిగతా 3లో..

# తొమ్మిదేళ్ల పాలనలో వేలకోట్ల అప్పులు

- రాష్ట్రాన్ని కేసీఆర్ భ్రష్టు పట్టించారు
- బంగారు తెలంగాణ పేరుతో అప్పుల తెలంగాణగా మార్చారు
- రాష్ట్రం విభజన సమయంలో ధనిక రాష్ట్రంగా తెలంగాణ
- తెలంగాణకు రావాల్సిన డబ్బును కేంద్రం ఎప్పుడూ ఆపలేదు
- మీట్ ది గ్రీట్ కార్యక్రమంలో నిర్మలా సీతారామన్



**హైదరాబాద్,నవంబర్21 :** కేసీఆర్ బంగారు తెలంగాణ అని చెబుతూ రాష్ట్రాన్ని అప్పుల తెలంగాణగా మార్చారని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఆరోపించారు. ఎన్నికల నేపథ్యంలో ఆమె మంగళవారం తెలంగాణలో పర్యటించారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ఎన్నికల ప్రచారం చేపట్టిన ఆమె అక్కడ ఏర్పాటు చేసిన మీట్ ది గ్రీట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పెట్టుబడులకు అనుకూలంగా ఉన్న రాష్ట్రాన్ని బీఆర్ఎస్ లోటు బడ్జెట్‌కు తీసుకువచ్చిందన్నారు. 2014లో రాష్ట్రం విభజన సమయంలో తెలంగాణలో ధనిక రాష్ట్రమని, తొమ్మిదేళ్ల పాలనలో కేసీఆర్ రాష్ట్రాన్ని వేలకోట్ల అప్పుల పాలు చేశాడని తెలిపారు. రాబోయే తరాల మీద భారం మోపేలా కేసీఆర్ తొమ్మిదేళ్ల పాలన ఉందన్నారు. అన్ని విధాలుగా రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన ఘనత కేసీఆర్‌దని మండిపడ్డారు. తెలంగాణ అవశ్యకతకు సంబంధించిన నీళ్లు, నిధులు నియమాకాలు ఇప్పటి వరకు అమలు కాలేదన్నారు. తెలంగాణకు రావాల్సిన డబ్బును కేంద్రం ఎప్పుడూ ఆపలేదని ఆమె చెప్పారు. వేలకోట్లు అప్పులు తెచ్చి ఒక్క ప్రాజెక్ట్‌ను కూడా సరిగా పూర్తి చేయలేదన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నాణ్యత అధ్వానంగా ఉందని, ఫిల్లర్లు కుంగిపోవడం మామూలు విషయం కాదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక దళితుడిని సీఎం చేస్తానని కేసీఆర్ మోసం చేశాడని పేర్కొన్నారు. తాటికొండ రాజయ్యను ఉప ముఖ్యమంత్రిని చేసి ఆరు నెలల్లోనే ఆ పదవి నుంచి తొలగించారన్నారు. కేసీఆర్ ప్రజలు గురించి కాకుండా కేవలం కుటుంబం గురించే ఆలోచిస్తున్నారని నిర్మలా సీతారామన్ ఆరోపించారు. ప్రశ్న పత్రాలు లీకు చేయడం సిగ్గుచేటన్నారు. విద్య ఇవ్వాల్సిన ప్రాధాన్యత ఇవ్వలేదని, రాష్ట్రంలో 11 యూనివర్శిటీల్లో 2 వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. 3016 నిరుద్యోగ భృతి ఇస్తానని ఇవ్వలేదు.. ఉద్యోగాలు భర్తీ చేయలేదు మిగతా 3లో..

# తెలంగాణలో కాంగ్రెస్‌కు డీఎంకే మద్దతు

### అభ్యర్థుల గెలుపుకోసం పనిచేస్తామని స్టాలిన్ పిలుపు

**హైదరాబాద్,నవంబర్21 :** రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల గడువు సమీ పిస్తున్న కొద్దీ ప్రధాన పార్టీలన్నీ తమ ప్రచారాలను హోరెత్తిస్తున్నాయి. అభ్యర్థులు ఇంటింటికీ తిరుగుతూ.. తమకే ఓటు వేసి గెలిపించా లంటూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. అదే సమయంలో ముఖ్య నేతలు సైతం సభలు, రోడ్ షోలతో అభ్యర్థులకు మద్దతు కూడగడుతున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తున్న వేళ.. అధికారం ఛేజిక్కిం చుకునేందుకు ఆ పార్టీ ఏ ఒక్క అవకాశాన్నీ వదులుకోవడం లేదు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా సుడిగాలి పర్యటనలు చేస్తుండగా.. ఏఐసీసీ అగ్రనేతలు సైతం ప్రచారాల్లో పాల్గొంటూ అభ్యర్థుల్లో జోష్ నింపుతున్నారు. ఈ క్రమంలోనే ఇప్పటికే రాష్ట్రంలో సీపీఐ, వైఎస్ఆర్‌టీపీలతో పొత్తు పెట్టుకున్న ఆ పార్టీకి.. తాజాగా మరో పార్టీ తమ మద్దతు ప్రకటించింది. రాష్ట్రంలో ఈ నెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ద్రవిడ మున్నేట్ర కజగం (డీఎంకే) కాంగ్రెస్ పార్టీకి తమ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఆ పార్టీ అధినేత, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ అధి కారికంగా ఓ ప్రకటనలో స్పష్టం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్‌తో కలిసి పని చేయాలని డీఎంకే సానుభూతిపరులకు సూచించారు. హస్తం పార్టీ అభ్యర్థులు భారీ మెజారిటీతో విజయం సాధించేలా పని చేయాలని కోరారు. తమిళనాడు రాష్ట్రంలో డీఎంకే అధినేత ఎంకే స్టాలిన్ నేతృత్వంలోని సర్కార్ అధికారంలో ఉన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం కాంగ్రెస్ నేతృత్వంలోని 'ఇండియా' కూటమిలో డీఎంకే భాగస్వామిగా ఉంది. తమిళనాడులోనూ డీఎంకే, కాంగ్రెస్ పార్టీ మధ్య పొత్తు ఉంది. గత ఎన్నికల సమయంలో ఈ రెండు పార్టీలు కలిసి పోటీ చేశాయి. ఈ క్రమంలోనే తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో హస్తం పార్టీకి మద్దతిస్తున్నట్లు స్టాలిన్ ప్రకటించారు. సీఎం కేసీఆర్‌కు షాక్..: అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే పార్టీ కాంగ్రెస్‌కు మద్దతిస్తున్నట్లు ప్రకటించడంతో కేసీఆర్‌కు షాక్ తగిలినట్లైంది. గతంలో భారతీయ జనతా పార్టీకి వ్యతిరేకంగా ఫ్రంట్ ఏర్పాటు విషయంలో పలు రాష్ట్రాల సీఎంలతో కేసీఆర్ భేటీ అయ్యారు.

## ప్రజానాడి




# రాష్ట్రంలో మరోసారి ఐటీ దాడుల కలకలం

### కాంగ్రెస్ అభ్యర్థి వివేక్ వెంకటస్వామి ఇంట్లో సోదాలు

**హైదరాబాద్,నవంబర్21 :** రాష్ట్రంలో శాసన సభ ఎన్నికల సమయం సమీపిస్తున్న తరుణం లో మరోమారు ఐటీ దాడులు కలకలం సృష్టిస్తు న్నాయి. ముఖ్యంగా ప్రధాన పార్టీల అభ్యర్థులపై ఐటీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. మరీ ముఖ్యంగా కాంగ్రెస్ అభ్యర్థులపై దాడులు జరుగుతున్నాయి. ఇటీవలే పొంగులేటి శ్రీని వాస్ ఇంట్లో ఐటీ అధికారులు సోదాలు నిర్వ హించిన విషయం తెలిసిందే. తాజాగా చెన్నూ రు కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ఎంపీ వివేక్ వెంక టస్వామి ఇల్లు, కార్యాలయాల్లో ఐటీ అధికారు లు సోదాలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి హైదరాబాద్‌లోని సోమాజిగూడ, మంచిర్యాలలోని ఆయన నివాసాల్లో అధికారులు తనిఖీలు జరిపారు. బేగంపేటలోని వివేక్ కార్యాలయంలోనూ సోదాలు చేశారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ 50 ఏళ్లు వెనక్కి

- ఎన్నికల్లో ప్రజలెవరూ ఆగం కావొద్దు
- ఢిల్లీ గద్దల నుంచి తెలంగాణను కాపాడుకోవాలి
- అసైన్డ్ భూముల రైతులకు హక్కులు కల్పిస్తాం
- దుబ్బాక కార్నర్ మీటింగ్‌లో మంత్రి కేటీఆర్



**దుబ్బాక,నవంబర్21 :** కాంగ్రెస్ పార్టీకి 11 సార్లు అధికారం ఇస్తే.. 55 ఏళ్లు రాష్ట్రాన్ని చావగొట్టారని మంత్రి కేటీఆర్ మండి పడ్డారు. ఆ పార్టీకి మరోసారి అవకాశమిస్తే.. మళ్లీ 50 ఏళ్లు వెనక్కిపోతామని హెచ్చరించారు. ఈ ఎన్నికల్లో ప్రజలెవరూ ఆగం కావొద్దని.. అందరం ఒక్కటై ఢిల్లీ గద్దల నుంచి తెలం గాణను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో డిసెంబర్ 3 తర్వాత అసైన్డ్ భూములు కలిగిన రైతులకు హక్కులు కల్పిస్తామని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ హయాంలో కాలిపోయే మోటార్లు, పేలిపోయే ట్రాన్స్‌ఫార్మర్లు ఉండేవదని ఎద్దేవా చేశారు. ఆ పార్టీకి 11 సార్లు ఛాన్స్ ఇస్తే.. 55 ఏళ్లు రాష్ట్రాన్ని చావగొట్టారని దుయ్యబట్టారు. సిద్దిపేట జిల్లా దు బ్బాకలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో పాల్గొన్న మంత్రి.. కాంగ్రెస్ నేతలు లక్ష్యంగా విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీకి ఎద్దు తెలియదు - వ్యవసాయం తెలియదని కేటీఆర్ మండిపడ్డారు. ఉత్తమ్‌కుమార్ రెడ్డి రైతు బంధు దుబారా అంటున్నారని.. ధరణి తీసేసి పట్వారీ వ్యవస్థ తెస్తామని భట్టి విక్రమార్క చెబుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ నేతల వ్యవహారం కొత్త సీసాలో పాత సారా అన్నట్లుగా ఉం టదని ఎద్దేవా చేసారు. ఈ క్రమంలోనే దుబ్బాకలో బీజేపీ అభ్యర్థి రఘునందన్‌రావు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని ఆరోపిం చారు. తట్టెడు మట్టి కూడా వేసి అభివృద్ధి చేయలేని ఆయనకు ఎందుకు ఓటెయ్యాలని ప్రశ్నించారు. ఈ ఎన్నికల్లో పొరపాటు చేస్తే 50 ఏళ్లు వెనక్కి పోతామని కేటీఆర్ హెచ్చ రించారు. కాంగ్రెస్ వాళ్లు మళ్లీ 50 ఏళ్లు వెనక్కి తీసుకెళ్తారని.. చీకటి రోజులు తెస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే డిసెంబర్ 3 తర్వాత 18 ఏళ్లు నిండిన ప్రతి ఆడ బిడ్డకు సౌభాగ్య లక్ష్మి కింద నెలకు రూ.3000 ఇస్తామని కేటీఆర్ తెలిపారు. దశల వారీగా ఆసరా పింఛన్ రూ.5 వేలకు పెంచుతామన్నారు. జనవరి నెల నుంచి కొత్త రేషన్‌కార్డులు, కొత్త పింఛన్‌లు ఇస్తామని స్పష్టం చేశారు. ఇవన్నీ జరగాలంటే అందరం ఒక్కటై.. ఢిల్లీ గద్దల నుంచి తెలంగాణను కాపా డుకోవాలని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో ఎదుర్కోలేక.. కాంగ్రెస్ కార్యకర్త ఒకరు కొత్త ప్రభాకర్‌ను కత్తితో పొడిచారన్న కేటీఆర్.. ఓటు పోటుతో కాంగ్రెస్, బీజేపీలను పొడిచి పొడిచి ఓడగొ ట్టాలన్నారు. ప్రజలు ఆగమాగం కావొద్దని.. ప్రభాకర్‌కు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ 3న దుబ్బాకలో బీఆర్ఎస్ జెండా ఎగరాలని సూచించారు. హరీశ్‌రావు, తాను కలిసి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా నిలుస్తామని.. కావాల్సిన ప్రతి పని చేస్తామని హామీ ఇచ్చారు. అసైన్డ్ భూముల విషయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తుంది.

## ఆస్తులన్నీప్రజలకు పంచేందుకు సిద్ధమా : బండి సంజయ్



**కరీంనగర్,నవంబర్21 :** మంత్రి గంగుల కమలాకర్‌పై బీజేపీ నేత బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విరుచు కుపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. గంగులను ఎందుకు గెలిపించాలని ప్రశ్నల వర్షం కురిపించారు. అవినీతిపరులు ఎవరో తేల్చుకుందామని.. ఆస్తులన్నీ ప్రజలకు పంచేందుకు సిద్ధమా అంటూ బండి సంజయ్ సవాల్ విసిరారు. "గంగుల నిన్నెందుకు గెలిపించాలి. రేషన్ మంత్రివి.. ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చావా బీసీ మంత్రివి ఎంత మందికి బీసీ బంధు ఇచ్చినవ్ వడ్ల మంత్రివి తాలు, కటింగ్ పేరుతో క్వింటాలుకు 10 కిలోలు దోచుకుంటావా పంట నష్టపోతే పరిహారం ఎందుకివ్వలేదు 15 ఏళ్లుగా ఎమ్మెల్యేవి.. పేదలకు ఇండ్లు ఎందుకు ఇవ్వలేదు సిగ్గు లేకుండా పేదల ఇండ్లను కూల్చివేయిస్తావా ఎంపీగా కరీంనగర్ అభివృద్ధి కోసం నేను తెచ్చిన నిధులివిగో.. అవినీతిపరులు ఎవరో తేల్చుకుందామా.. ఆస్తులన్నీ ప్రజలకు పంచేందుకు సిద్ధమా" అంటూ బీజేపీ నేత ప్రశ్నించారు. బీజేపీ అధికారంలోకి వస్తే.. వరికి మద్దతు ధర రూ.3100 ఇస్తామని బండి సంజయ్ హామీ ఇచ్చారు.

## బెదిరిస్తే భయపడం : ఈటల



**సిద్దిపేట,నవంబర్21 :** గజ్వేల్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని మల్లన సాగర్ భూ నిర్వాసితుల ఆర్అండ్ఆర్ కాలనీలో ఈటెల ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఆయన మాట్లాడు తూ.. "బెదిరిస్తే భయపడం.. మేము ఫైటర్లం. ప్రజలకు అండగా ఉంటాం.. కాలికి ముళ్ళు గుచ్చితే పన్నుతో తిస్త. ఎవరైతే మల్లన్న సాగర్‌భూనిర్వాసితులను చెట్టుకొకలను పుట్టకొకలను చేశారో వాళ్ళే నా పై పోటీ చేసే దమ్ము లేక బీజేపోల్లను రానివ్వొద్దు అం టున్నారు. మీకు బాధ ఉంటే బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని బొంద పెట్టండి. ప్రభుత్వ విలువ ప్రకారం భూ నిర్వాసితులకు నష్టపరిహారం ఇస్తుంటే మార్కెట్ ధర ప్రకారం ఇవ్వాలని నేను అన్నా నా మాట వినలేదు. భూ నిర్వాతులకు భూములను దూరం చేసి వాళ్ళను అడ్డా మీద కూలీలను చేశారు.దౌర్జన్యాన్ని,పోలీసులను నమ్ముకున్నోల్లు ఎప్పటికీ బాగుపడరు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంవత్సరానికి నాలుగు సిలిండర్‌లు ఉచితంగా అధిస్తాం. అదే విధంగా కళ్యాణ లక్ష్మీలక్ష నుంచి రెండు లక్షలకు పెంచుతాం. రూ.2100 ఉన్న వడ్లకి రూ.3100లకు పెంచుతూ మొత్తం ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేస్తాం" అని ఈటెల రాజేందర్ స్పష్టం చేశారు.

## ఎన్నికలంటే పండుగ కాదు... ఐదేళ్ల భవిష్యత్



**సిద్దిపేట,నవంబర్21 :** ఎన్నికలు అంటే మూడు రోజుల పండుగ కాదు, ఐదేళ్ల భవిష్యత్, మన అభివృద్ధి. సీఎం కేసీఆర్ సీఎం అయ్యాక హుస్నాబాద్ ఎంతో అభివృద్ధి చెందింది. గతంలో ఎంతో మంది వచ్చి వెళ్లారు. నీళ్ళు ఇవ్వలేదు, రోడ్లు ఇవ్వలేదు. అన్ని రంగాల్లో నేడు హుస్నాబాద్ అభివృద్ధి చెందుతున్నదని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. మంగళవారం హుస్నాబాద్ నియోజకవర్గం కొహెడ రోడ్ షోలో మంత్రి పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ వల్ల కాళేశ్వరం అయ్యింది. శనిగరం ద్వారా నీళ్లు వస్తున్నాయి. అన్ని గ్రామాలకు మహిళా భవనాలు పూర్తి చేశామన్నారు. కరోనా వచ్చిన నాడు ఎవరు రాలేదు. కాంగ్రెస్ వాళ్లు ఎక్కడ ఉన్నరని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలు అని చెప్పి కర్ణాటకలో మోసం చేశారు. వాళ్ల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టు అయ్యిందన్నారు. కాంగ్రెస్ ను నమ్మితే కైలాసం ఆటలో పాము మింగినట్టే. ఆరు గ్యారెంటీలు ఏమో గానీ, ఆరు నెలలకు ఒక్కరూ సీఎం అవుతారన్నారు. పొన్నం ప్రభాకర్ పెద్ద పెద్ద పోస్టర్లు వేశారు. వాళ్ల దాంట్లో ఉన్న దానికంటే మన మేనిఫెస్టో ఎంతో మంచిదన్నారు. బీజేపీ వాళ్లు కరెంట్‌కు మీటర్లు అంటే, కాంగ్రెస్ వాళ్లు మూడు గంటల కరెంట్ అంటున్నారు. విరామం లేకుండా కరెంట్ ఇచ్చిన కేసీఆర్ ను, విరామం లేకుండా గెలిపించాల్సిన బాధ్యత మన పై ఉందన్నారు. కాంగ్రెస్ నమ్మితే కుక్కతోక పట్టుకొని గోదారి ఈదినట్టేనని, ఎమ్మెల్యేగా సతీష్‌నుమంచి మెజార్టీతో గెలిపించాలన్నారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన నాయకులు మంత్రి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

## దళితవర్గం భట్టికి ఓటు వేయొద్దు : సిఎం



**మధిర,నవంబర్21 :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచేది లేదు సచ్చేది లేదు.. ఆ పార్టీకి 20 సీట్లే వస్తాయని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. మధిర నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజ్‌కు మద్దతుగా ప్రసంగించారు. ఇవాళ కాంగ్రెసోళ్లు కొత్త డ్రామా మొదలు పెట్టింద్రు. కాంగ్రెస్‌లో ఇవాళ డజన్ మంది ముఖ్యమంత్రులు ఉన్నారు. వాడు గెలిచేది లేదు సచ్చేది లేదు. గ్యారెంటీగా చెబుతున్నా.. మళ్లగదే 20 సీట్లు. 20 లోపే ఇంకా. ఇవాళ మధిర పర్యటనతో 70 నియోజకవర్గంలో మాట్లాడుతున్నా. నేను ఇంకా 30 నియోజకవర్గాలు వెళ్లాల్సి ఉంది. అయింతా 30 పోతే ఇంకా ఊడ్సుకపోతది కాంగ్రెస్. నేను ఎట్లేట్ల పోతనో.. అట్ల ఊడ్సుకోని పోతున్నది కాంగ్రెస్. ఏం లేదు అంత వట్టిదే డంబాచారం. చాలా బ్రహ్మాండంగా పాత మెజార్టీ కంటే రెండు సీట్లు పెంచుకొని బీఆర్ఎస్ గవర్నమెంటే వస్తుంది. అందులో మీకు ఎలాంటి అనుమానం అవసరం లేదు అని కేసీఆర్ స్పష్టం చేశారు. మీరు కమల్ రాజ్‌ను గెలిపిస్తే లాభం జరగుదది కానీ.. ఈ భట్టి విక్రమార్కతో వచ్చేది ఏంది పోయేది ఏంది..? వట్టిగనే మిమ్మల్ని మాయమశ్చీంద్ర చేసి, నాకు ముఖ్యమంత్రి అని చెబుతుండు. ఆ పార్టీ గెలిస్తే కదా ముఖ్యమంత్రి. అదంతా అయ్యే పనికాదు. దళితవర్గం ఒక్క ఓటు కూడా భట్టి విక్రమార్కకు వేయొద్దు. ఈ పట్టి లేని భట్టి విక్రమార్కకు ఓటేస్తే మీకు వచ్చేది ఏంది..? పట్టులేనటువంటి, పట్టించుకోనటువంటి భట్టి విక్రమార్క మనకు చేసేది ఏంది..? ఆయన నియోజకవర్గానికే ఆరు నెలలకు ఒకసారి వస్తడు. చుట్టపు చూపులా వచ్చే మనిషి. అంతే కదా..? అని కేసీఆర్ పేర్కొన్నారు.

## నన్ను ఓడించేందుకు కుట్రలు : సీతక్క



**ములుగు,నవంబర్21 :** నన్ను ఓడించేందుకు బీఆర్ఎస్ పెద్దలు అనేక కుట్రలు చేస్తున్నారని ఎమ్మెల్యే సీతక్క అన్నారు. ఈవీఎంలలో తన ఫోటో, గుర్తు సైజు తగ్గించారన్నారు. దీనిపై మా కార్యకర్తలు అర్ధరాత్రి వరకూ నిరసన తెలిపారన్నారు. జిల్లా కలెక్టర్ బీఆర్ఎస్‌కు అనుకూలంగా పనిచేస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్ కండువా లేని బీఆర్ఎస్ కార్యకర్తగా పనిచేస్తున్నారని సీతక్క పేర్కొన్నారు. మహిళా కలెక్టర్ అని గౌరవం ఇస్తున్నామని.. అయినా ఆమె బీఆర్ఎస్ కు అనుకూలంగా పనిచేస్తున్నారన్నారు. కలెక్టర్‌పై ఎలక్షన్ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు. తనను ఓడించేందుకు అనేక కుట్రలు చేస్తున్నారన్నారు. ప్రజలకు మద్దతుగా ఉండే తనను అణచివేసి ఇక్కడి వనరులను దోచుకోవాలని చూస్తున్నారన్నారు. విచ్చలవిడిగా డబ్బులు ఖర్చు చేస్తున్నారని సీతక్క పేర్కొన్నారు.

# జమిలితో ప్రజలకు ఎంతో ప్రయోజనం




**న్యూఢిల్లీ,నవంబర్21 :** జమిలి ఎన్నికలపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జమిలి ఎన్నికలు దేశప్రయోజనాలతో ముడిపడిన అంశమని అన్నారు. జమిలితో దేశప్రజలకే ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. దేశమంతా ఒకేసారి ఎన్నికలు నిర్వహించడంపై సాధ్యాసాధ్యాల అధ్యయనం కోసం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీ ఏర్పాటైన విషయం తెలిసిందే. సోమవారం ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీలో జరిగిన మీడియా సమావేశంలో పాల్గొన్న కోవింద్ జమిలి ఎన్నికల గురించి ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఒకే దేశం ? ఒకే ఎన్నికకు మద్దతు తెలిపారు. జాతీయ ప్రయోజనాల దృష్ట్యా జమిలి ఎన్నికల ఆలోచనకు మద్దతు ఇవ్వాలని అన్ని రాజకీయ పార్టీలను రామ్‌నాథ్ కోవింద్ కోరారు. ప్రజలు దీని నుండి ఎక్కువ ప్రయోజనం పొందుతారని అన్నారు. పార్టీతో సంబంధం లేకుండా కేంద్రంలో ఉన్నవారికి కూడా మేలు జరుగుతుందని వివరించారు. 'దేశంలో జమిలి ఎన్నికల కోసం ప్రభుత్వం ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ఆ కమిటీకి నన్ను చైర్మన్‌గా నియమించింది. ఈ కమిటీ అధ్యయనం చేసి జమిలి ఎన్నికలు అమలు చేయడంపై ప్రభుత్వానికి సూచనలు ఇస్తుంది. ఇప్పటికే దేశంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సంప్రదింపులు జరిపి వారి అభిప్రాయాలను తీసుకున్నాం.

అన్ని పార్టీలూ ఏదో ఒక సమయంలో జమిలి ఎన్నికలకు మద్దతు ఇచ్చాయి. ఒకే దేశం ? ఒకే ఎన్నికలు అమలు చేస్తే కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకే మేలు జరుగు తుంది. అది బీజేపీ కావొచ్చు.. కాంగ్రెస్ కావొచ్చు. లేదా మరే ఇతర రాజకీయ పార్టీ అయినా కావొచ్చు. అందులో ఎటువంటి వివక్షా లేదు. ముఖ్యంగా ప్రజలే దీని నుండి ఎక్కువ ప్రయోజనం పొందుతారు. ఒకేసారి ఎన్నికల ద్వారా డబ్బు ఆదా అవుతుంది. దాని ద్వారా వచ్చే ఆదాయాన్ని దేశ అభివృద్ధికి ఉపయోగించవచ్చు. ఇది జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన విషయం. ఒక రాజకీయ పార్టీ ప్రయోజనాలతో ముడిపడింది కాదు. అందుకే దేశానికి మేలు జరిగేలా నిర్మాణాత్మకంగా సహకరించాలని అన్ని పార్టీలను అభ్యర్థిస్తున్నాం' అని అన్నారు. కాగా, దేశంలో జమిలి ఎన్నికల నిర్వహణపై గత కొంతకాలంగా చర్చ జరుగుతూ వస్తున్నది. జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యాసాధ్యాలపై కూడా భిన్న వాదనలు వినిపిస్తున్నాయి. కొందరు జమిలి ఎన్నికలతో ప్రయోజనాలు ఉన్నాయంటే, ఇంకొందరేమో జమిలి ఎన్నికలతో ఒరిగేదేమీ లేదని అంటున్నారు. ఈ నేపథ్యంలో జమిలి ఎన్నికల నిర్వహణపై ఓ క్లారిటీ కోసం కేంద్రం కమిటీని నియమించింది. ఈ కమిటీకి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వం వహిస్తున్నారు.

## మోసపూరిత వాగ్దానాలతో రెండుసార్లు అధికారంలోకి బీఆర్ఎస్

### ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి



**హైదరాబాద్,నవంబర్21 :** కూకట్‌పల్లిలో ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. బీజేపీ మిత్రపక్షమైన జనసేన పార్టీకి చెందిన అభ్యర్థి ప్రేమ్ కుమార్ కు ఓటు వేస్తే.. అతడి ద్వారా నియోజక వర్గంలో అభివృద్ధి పనులకు సపోర్టు ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మార్పు అనేది అవసరమని ప్రజలు భావిస్తున్నారు.. బీఆర్ఎస్ ఇచ్చిన హామీలు నీటి మూటలుగా మారిపోయాయన్నారు. బీజేపీ, జనసేన పార్టీ ప్రజల సమస్యలపై గళం విప్పి పోరాడే పార్టీలు.. ఈ పార్టీల అభ్యర్థులను ఆదరిస్తే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయి.. నియోజక వర్గంలో ట్రాఫిక్, మౌలిక వసతుల సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అనా పురందేశ్వరి అన్నారు. మోసపూరిత వాగ్దానాలతో రెండుసార్లు అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీపై ప్రజలు ఆలోచించుకోవాలి అని పురందేశ్వరి కోరారు. ఇక్కడ లక్ష ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చి తొమ్మిది సంవత్సరాల పాటు అధికారంలో ఉండి మాట తప్పారు.. ఒక్కసారి టీఎస్పీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చి, అదే కార్యాలయం ద్వారా పేపర్ లీక్ అవ్వటంతో అభ్యర్థులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు.. అసలు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారనేది బీఆర్ఎస్ చెప్పాల్సిన అవసరం ఉంది అని ఆమె ప్రశ్నించారు. పేద ప్రజలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇస్తామని గొప్ప వాగ్దానాలు చేశారు.. కానీ ఆ హామీ నెరవేర్చలేదని.. జీహెచ్ఎంసీలో 9 లక్షల అప్లికేషన్స్ ఉండగా కేవలం 50 వేల ఇండ్లు మాత్రమే నిర్మించారు అని పురందేశ్వరి ఆరోపించారు. పేదవాడి సొంతింటి కళ కలగానే మిగిలిపోయింది అని ఏపీ బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. దళితుడిని ముఖ్యమంత్రి చేస్తానని కేసీఆర్ మాట తప్పారు.. దళితులకు భూమి ఇస్తానని హామీ ఇచ్చి నెరవేర్చలేదు.. దళిత బంధు స్కీంలో అవినీతి జరుగుతుంది.. ఆ అవినీతినీ కేసీఆర్ స్వయంగా ఒప్పుకున్నారు.. పాఠశాలలు, కాలేజీలు, యూనివర్సిటీల్లో ఉపాధ్యాయులకు వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయి.. వాటిని భర్తీ చేయటం లేదు.. ఏ హామీ నెరవేర్చారనేది చెప్పి కేసీఆర్ ఓటు అడగాల అని ఆమె ప్రశ్నించారు. దేశంలో 4 కోట్ల ఇండ్లను మంజూరు చేశారు.. వాటిలో 3 కోట్ల ఇండ్ల నిర్మాణం పూర్తి చేసాము.. రాష్ట్రంలో డబుల్ బెడ్ రూం ఇళ్ళ నిర్మాణంలో కేంద్రం ఇచ్చిన డబ్బులు ఉన్నాయి.. అనేక అభివృద్ధి కార్యక్రమాలలో కేంద్రం యొక్క సహాభాగం ఉన్నది.. సబ్ కే సాత్ సబ్ కా వికాస్ అంటూ అందరి అభివృద్ధిని కాంక్షితున్నది బీజేపీ పార్టీ అని పురందేశ్వరి వెల్లడించారు.

## పదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని భ్రష్టుపట్టించారు

(మొదటిపేజీ తరువాయి)

సంపూర్ణ మద్దతు పలకాలని కోరారు. బీఆర్ఎస్ పాలనపై విమర్శలు గుప్పించిన రేవంత్... పదేళ్ల కేసీఆర్ పాలనలో నిధులన్నీ గజ్వేల్, సిరిసిల్ల, సిద్దిపేట నియోజకవర్గాలకే మళ్లించారని వెనుబడిన పాలమూరును మరింత వెనకకు నెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఆగర్భ శ్రీమంతులుగా కల్వకుంట్ల కుటుంబ మాత్రమే బాగుపడిందని.. యావత్తు ప్రజానీకం అప్పుల ఊబిలోకి జారుకుందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ రాష్ట్రంలో రూ. లక్ష కోట్లు దోపిడీ చేసి.. లక్షలాది రూపాయలు సంపాదించుకొని ఈరోజు కేసీఆర్, కేటీఆర్ వారి పార్టీలో ఉన్నవాళ్ల కలలు మాత్రమే నెరవేరాయి. ఈ పది సంవత్సరాల్లో ఎవరైనా బాగుపడ్డారంటే.. ఎవరైనా ఆగర్భ శ్రీమంతుడు అయ్యారంటే.. ఎవరికైనా ఫామ్ హౌస్‌లు వచ్చాయంటే.. ఎవరైనా విలాసవంతమైన జీవితం గడుపుతున్నారంటే అది కేవలం కేసీఆర్ కుటుంబం మాత్రమేనని అన్నారు. ఇక అభివృద్ధి కోసం ఎవరి దగ్గరో చేతులు చాచడం కాదని.. మీ అభివృద్ధి.. మీ భవిష్యత్తు మీ చేతిలోనే ఉందని అది మీరు వేసే ఓటు నిర్ణయిస్తుందని వ్యాఖ్యానించారు. వనపర్తికి పరిశ్రమలు రావాలంటే ఇక్కడ కాంగ్రెస్ గెలవాలని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని.. కేసీఆర్ కుటుంబం.. పార్టీ నేతల కలలు మాత్రమే నెరవేరాయని విమర్శించారు. మంత్రి నిరంజన్ రెడ్డిపై రేవంత్ ఫైర్..: లక్ష కోట్ల కేసీఆర్ అవినీతికి కాళేశ్వరం మూడేళ్లకే ఇసుక కదిలింది.. మేడిగడ్డ కూలిందని ఎద్దేవా చేశారు. వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డిపై విమర్శలు గుప్పించిన రేవంత్ రెడ్డి.. లాల్చీ వేసుకున్న ప్రతివాడూ లాల్ బహదూర్ శాస్త్రి కాదు.. పంచె కట్టిన ప్రతివాడూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాదంటూ మంత్రి నిరంజన్ రెడ్డిపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పంచె కట్టుకుని నిరంజన్ రెడ్డి తనకు తాను వైఎస్ రాజశేఖర్ రెడ్డిని అనుకుంటున్నా రని ఎద్దేవా చేశారు. కేసీఆర్ కేబినెట్‌లో అత్యంత అవినీతిపరుడని ఆరోపిం చారు. గుడి, బడి అని తేడా లేకుండా కబ్జాలు చేశారని వందల ఎకరాల్లో ఫామ్ హౌస్‌లు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో 59 ఏళ్లలోపు చనిపోయిన రైతులు 83వేలు ఉంటే.. కేంద్రం లెక్కల ప్రకా రం మరో 9 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని.. దీంతో 91వేల రైతుల చావులకు వ్యవసాయశాఖ మంత్రి నిరంజ్‌రెడ్డి బాధ్యత వహించాలన్నారు. రైతు ఆత్మహత్యలను ఆపేందుకే కాంగ్రెస్ రైతు భరోసా పథకం ప్రకటించిందని తెలిపారు. పదేళ్లు కేసీఆర్?కు అవకాశం ఇచ్చారని.. ఒక్క అవకాశం కాంగ్రెస్? పార్టీకు ఇవ్వమని అభ్యర్థించారు.

## తొమ్మిదేళ్ల పాలనలో వేలకోట్ల అప్పులు

(మొదటిపేజీ తరువాయి)

అని ఆమె తెలిపారు. 17 సార్లు ప్రశ్నపత్రాలు లీక్ చేసి నిరుద్యోగ యువత ఆత్మహత్యలు చేసుకునేలా బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. రైతుల ఆత్మహత్యలపై నిర్మలా సీతారామన్ కామెంట్స్ ప్రజలకు ఉపయోగపడే పని ఏదీ బీఆర్ఎస్ చేయడం లేదన్నారు. బంగారం లాంటి రాష్ట్రాన్ని అధ్వాన్నంగా తయారు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో 6 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. రైతు సంక్షేమం కోసం తెలంగాణకు జాతీయ పసుపు బోర్డును మోదీ ఇచ్చారని ఆమె తెలిపారు. ఇక బీజేపీ అధికారంలోకి వచ్చాక ఓటు బ్యాంకు రాజకీయాల కోసం తీసుకువచ్చిన మతపరమైన రిజర్వేషన్లను తొలగిస్తామన్నారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని, రాజ్యాంగం ప్రకారం ఇప్పుడు ఎస్సీ వర్గీకరణకు ఆర్డినెన్సు తీసుకురావడం సాధ్యం కాదని చెప్పారు. జనవరి 22న అయోధ్య దర్శనానికి తెలంగాణ వృద్ధులను ఉచితంగా తీసుకెళ్తామన్నారు.



ప్రధాన మంత్రి కావాలని కేసీఆర్ ప్రాంతీయ పార్టీని జాతీయ పార్టీగా మార్చారనిన్నారు. అభివృద్ధి పేరుతో అప్పుడు చేస్తున్నారు తప్పా.. ఏం చేయడం లేదన్నారు. హైదరాబాద్‌లో ఎప్పటినుంచో ఉన్న కంపెనీలను చూపిస్తూ అభివృద్ధి అంటున్నారని, కానీ ఇతర జిల్లాలలో మాత్రం ఎలాంటి అభివృద్ధి జరగలేదని నిర్మలా సీతారామన్ వ్యాఖ్యానించారు.

## కేసీఆర్ తలకిందులుగా తపస్సు చేసినా నన్ను ఓడించలేరు

(మొదటిపేజీ తరువాయి)



గెలిపించండి.. నా అభ్యర్థిని గెలిపించండని కేసీఆర్ లెక్కకు మిక్కిలిగా సభలు పెడుతున్నారు. తానే గజ్వేల్లో గెలవలేనని కామారెడ్డి వెళ్లిన కేసీఆర్.. కాంగ్రెస్ ఓడిపోతుందని చెప్పడం హాస్యాస్పదం. తెలంగాణ సీఎం ఎవరో మా అధిష్టానం నిర్ణయిస్తుంది. సీఎంగా ఉండి కేసీఆర్ ఫాం హౌస్ కే పరిమితం అయ్యారు. సీఎల్పీ నేతగా నా నియోజకవర్గంలో సమస్యలను పరిష్కరిస్తూనే రాష్ట్ర సమస్యల పరిష్కారానికి ప్రయత్నించాను. దళిత బంధు అమలు విషయంలో కేసీఆర్ నన్ను ఆహ్వానించింది నిజం కాదా..? దళిత బంధు అమలు విషయంలో నేను సూచనలు చేసింది నిజం కాదా..? దళిత బంధును కేసీఆర్ ఎస్సీ వర్గం ఓట్ల కోణంలో మాత్రమే చూశారు.' అని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు.

## చంద్రబాబు బెయిల్‌ను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టుకు సీఐడీ

**విజయవాడ,నవంబర్21 :** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో తెలుగుదేశం అధినేత చంద్రబాబుకు హైకోర్టు బెయిల్ మంజూరు చేయడంపై... ఏపీ సీఐడీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. బెయిల్ మంజూరు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సీఐడీ సుప్రీంలో సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేసింది. ఈ మేరకు సుప్రీంకోర్టులో పిటిషన్ వేసినట్లు ఏఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి తెలిపారు. హైకోర్టు తీర్పు న్యాయసమ్మతం, చట్టసమ్మతం కాదన్న పొన్నవోలు... చంద్రబాబుకు బెయిల్ ఇవ్వడం దురదృష్టకరమని ఆక్షేపించారు. స్కిల్ కేసులో ఆర్థిక అవకతవకలపై తగిన సాక్ష్యాధారాలు సమర్పించినా హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదన్నారు. అందుకే సుప్రీంకోర్టును ఆశ్రయించామని ఏఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి తెలిపారు. నైపుణ్యాభివృద్ధి సంస్థ కేసులో చంద్రబాబుకు సోమవారం హైకోర్టు బెయిలు మంజూరు చేసింది. చంద్రబాబు, టీడీపీ ఖాతాలకు నిధులను మళ్లించారనేందుకు సీఐడీ ఎలాంటి ప్రాథమిక ఆధారాలూ సమర్పించలేక పోయిందని.. ఇప్పటికే హైకోర్టు తేల్చిచెప్పింది. ఇలాంటి తీవ్రమైన ఆరోపణలు చేస్తున్నప్పుడు చంద్రబాబుకు రిమాండ్ విధించాలని అభ్యర్థించక ముందే తగిన ఆధారాలను సేకరించి ఉండాల్సిందని అభిప్రాయపడింది. నిధులు టీడీపీ ఖాతాలోకి చేరాయనేందుకు దర్యాప్తు సంస్థ వద్ద ఆధారాలేవీ లేవని స్పష్టం చేసింది. ఈ విషయాన్ని దర్యాప్తు లోపంగా భావిస్తున్నామని పేర్కొంది. ఇప్పటికే సుప్రీంకోర్టులో చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై తీర్పు పెండింగ్‌లో ఉన్న విషయం తెలిసిందే.

## రాష్ట్రంలో ఓటర్ల జాబితా అవకతవకలపై ఈసీకి టీడీపీ నేతల ఫిర్యాదు



విజయవాడ,నవంబర్21 : ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ల జాబితాపై ఎన్నో సందేహాలు వ్యక్తం అవుతూనే ఉన్నాయి.. అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీపై ప్రతిపక్ష నేతలు.. విపక్ష టీడీపీపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘానికి పోటాపోటీగా ఫిర్యాదు కూడా చేసుకున్నారు..రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను కలిసి కూడా సమస్యను వారి దృష్టికి తీసుకెళ్లారు.. కొందరు అధికారులపై వేటు కూడా పడింది.. అయితే, మరోసారి కేంద్ర ఎన్నికల సంఘాన్ని తెలుగుదేశం పార్టీ నేతలు కలిశారు. ఓటర్ల జాబితాలో అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆరోపణల నేపథ్యంలో.. టీడీపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు నేతృత్వంలో కేంద్ర ఎన్నికల కమిషనర్‌ను టీడీపీ బృందం కలిసింది. అధికార పార్టీ ఒత్తిడితో ఓటర్ల జాబితాలో అవకతవకలు జరుగు తున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. కాగా, మాజీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబుకు స్కిల్ కేసులో రెగ్యులర్ బెయిల్ లభించడంతో టీడీపీ నేతల్లో కొత్త ఉత్సాహం కనిపిస్తోంది. ఏపీలో ఓటర్ల జాబితాలో అక్రమాలు జరుగుతున్నాయని ఇటీవల టీడీపీ నేతలు ఆరోపణలు చేస్తున్నారు. గతంలో చంద్రబాబు అరెస్ట్‌కు ముందు ఢిల్లీ వెళ్లి కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. దీంతో మరోసారి తెలుగు తమ్ముళ్లు ఢిల్లీ బాట పట్టారు. వైసీపీ నేతలు రాష్ట్ర వ్యాప్తంగా వేల సంఖ్యలో దొంగ ఓట్లు నమోదు చేయిస్తున్నారని.. ఇదే సమయంలో విపక్షాల మద్దతుదారుల ఓట్లు పెద్ద సంఖ్యలో తొలగిస్తున్నారని టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు.

# ఆ గవర్నర్లపై కొరడా ఝులిపించిన సుప్రీం కోర్టు!

ప్రతిపక్ష రాష్ట్రాల్లో గవర్నర్ల తీరు మునుపెన్నడూ లేనివిధంగా విమర్శలు ఎదుర్కొంటుంది. వారు అవలంభిస్తోన్న ఘర్షణ దోరణిని యావత్ దేశ ప్రజలు కొంతకాలంగా గమనిస్తున్నారు. చివరకు గవర్నర్ల తీరును నిరసిస్తూ ప్రతిపక్ష పాలిత ప్రభుత్వాలు ఉన్నత న్యాయస్థానాలకు ఆశ్రయించాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలోనే సుప్రీం కోర్టు గవర్నర్ల వ్యవహార శైలిని ఆక్షేపించింది. ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల గవర్నర్లు ఎంతకీ ప్రజాస్వామికం కాకపోడంతో సుప్రీం కోర్టు గట్టిగా కొరడా ఝుళి పించక తప్ప లేదు. దానితో దిగి వచ్చిన తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి తన వద్ద మూడేళ్ళుగా పెండింగ్‌లో వున్న పది బిల్లులను ఒకేసారి ముఖ్యమంత్రి ఎమ్‌కె స్టాలిన్ ప్రభుత్వానికి తిప్పి పంపా రు. ఎటువంటి అభిప్రాయం వెల్లడించకుండా బిల్లులు వెనక్కి పంపించడం ద్వారా గవర్నర్ ఎక్కడ లేని అసహనాన్ని ప్రదర్శించి రాజ్‌భవన్ కు తగని రీతిలో వ్యవహరించారు. అయితే, తమిళనాడు లోని డీఎంకే ప్రభుత్వం వెనువెంటనే గత శనివారం నాడే శాసన సభను ప్రత్యేకంగా సమావేశపరచి ఆ బిల్లులకు తిరిగి ఆమోదం పొందింది. బిల్లులను శాసన సభ యథాతథంగా తిరిగి ఆమోదించి పంపిన తర్వాత వాటిపై తన సమ్మతి ముద్రను వేసి పంపించకుండా తన వద్ద వుంచుకొనే అధికారం గవర్నర్‌కు లేదని రాజ్యాంగం 200 అధికరణ స్పష్టం చేస్తోంది. దీని ప్రకారం శాసన సభ ఆమోదంతో తమ వద్దకు వచ్చే బిల్లులను గవర్నర్లు సాధ్యమైనంత త్వరగా ఆమోద ముద్ర వేసి రాష్ట్ర ప్రభుత్వా నికి పంపించాలని సుప్రీం కోర్టు గత ఏప్రిల్‌లో తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసుకొన్న పిటిషన్‌పై స్పందిస్తూ దృఢంగా అభిప్రాయపడింది. అసెంబ్లీలో పచ్చజెండా ఊపి పంపిన బిల్లులకు ఆమోద ముద్ర వేయవలసిందిగా గవర్నర్‌కు ఆదే శించాలని ఆ పిటిషన్‌లో సుప్రీం కోర్టును తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఇది జరిగిన తర్వాత కూడా తమిళనాడు గవర్నర్ తన వద్ద గల బిల్లులకు విముక్తి ప్రసాదించలేదు. పది బిల్లులను తిప్పి పంపిన ఆయన మరి కొన్ని బిల్లులను ఇంకా తన వద్ద వుంచుకున్నట్టు సమాచారం. రాజ్‌భవన్లు, గవర్నర్లు వున్నది కేంద్రం ఏజెంట్లుగా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వారధులుగా పని చేయడానికే కాదు, రాష్టాల్లో పాలన ఎటువంటి ఆటంకాలు లేకుండా సాగేలా తోడ్పడానికే తప్ప తామే ఆటంకాలు కా వడానికి కాదు కదా! 200 అధికరణ ప్రకారం గవర్నర్లు బిల్లులను ఆమోదించడమో, తిరస్కరించడం లేదా తిప్పి పంపడమో, ప్రత్యేక నేపథ్యంలో వాటిని రాష్ట్రపతికి నివేదించడమో చేయాలి. పెండింగ్ బిల్లులను ఆమోదించి పంపేలా గవర్నర్లను ఆదేశించాల్సిందని తెలంగాణ, తమిళనాడు, కేరళ, పంజాబ్ ప్రభుత్వాలు సుప్రీం కోర్టును ఆశ్రయించాయి. ఈ నెల 6న పంజాబ్ ప్రభుత్వ పిటిషన్‌ను విచారిస్తూ తాము ఆ రాష్ట్ర ప్రజలెన్నుకున్న ప్రతినిధులు కాము అనే వాస్తవాన్ని గవర్నర్లు గుర్తించాలని సుప్రీం కోర్టు సూటిగా చెప్పింది. ఎన్నికైన ప్రభుత్వా ల శాసన నిర్మాణ కార్యకలాపాల్లో తమకు పరిమిత అధికారాలే వుంటాయన్న విషయాన్ని వారు గ్రహించాలని చెప్పింది. అంతేకాకుండా ప్రభుత్వాలు తమ శాసన సంబంధమైన అధికారాల విష యంలో న్యాయస్థానాలను ఆశ్రయించాల్సిన పరిస్థితిని కల్పించ వద్దని కూడా గవర్నర్లకు సుప్రీం కోర్టు బుద్ధి చెప్పింది. ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ సారథ్యంలోని ముగ్గురు జడ్జీల ధర్మ పీఠం తాజాగా సోమవారం నాడు తమిళనాడు కేసులో విచారణ జరుపుతూ గవర్నర్ రవి తీరుపై తీవ్రంగా వ్యాఖ్యానించింది. 2020 నుంచి బిల్లులను ఆయన తన వద్ద వుంచుకోడం ఆందోళనక ర మైన విషయమని అభిప్రాయపడింది. పంజాబ్ కేసులో తాము నవంబర్ 10న ఆదేశాలు జారీ చేసిన తర్వాతనే తమిళనాడు గవర్నర్‌లో కదలిక వచ్చిందంది. తాము నోటీసు ఇచ్చిన తర్వాతనే తమిళ నాడు గవర్నర్ దారికి వచ్చారని చెప్పింది. మూడేళ్ళుగా ఈయన ఏమి చేస్తున్నట్టు, రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించినంత వరకు ఎందుకు క్రియారహితం గా వున్నట్టు అని ప్రశ్నించింది. విచారణను వచ్చే నెల 1కి వాయిదా వేసింది. శాసన సభ ప్రత్యేక సమావేశాన్ని జరిపించి గవర్నర్ పంపిన బిల్లులను తిరిగి ఆమోదింప చేసినట్టు తమిళనాడు ప్రభుత్వం ధర్మాసనానికి తెలియజేసిం ది. గవర్నర్ తమకు రాజకీయ శత్రువుగా వ్యవహరిస్తున్నట్టు తమిళనాడు ప్రభుత్వం సుప్రీం కోర్టుకు ఫిర్యాదు చేసి వుంది. పందెపు సొమ్ముతో ఆన్‌లైన్ జూదం ఆడడానికి సంబంధించిన బిల్లును, వైద్య విద్యలో ప్రవేశానికి కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన జాతీయ యోగ్యత పరీక్ష (నీట్) రద్దు బిల్లును ఇంతకు ముందు తమిళనాడు గవర్నర్ తిప్పి పంపగా వాటిని కూడా శాసన సభ పునరామోదంతో ప్రభుత్వం రాజ్‌భవన్‌కు మళ్ళీ పంపింది. ఆతర్వాత నీట్ బిల్లును గవర్నర్ రవి రాష్ట్రపతికి పంపిం చారు. ఈ బిల్లు విషయంలో ముఖ్యమంత్రి స్టాలిన్ రాష్ట్రపతిని కలిసి విజ్ఞప్తి పత్రాన్ని కూడా సమ ర్పించా రు. ఇదంతా చూస్తుంటే కేంద్రంలోని బీజేపీ పాలకులు రాష్ట్రాల్లోని ప్రతిపక్ష ప్రభుత్వాలను ఇరకాటంలో పెట్టి ఇబ్బందులపాలు చేయడానికి గవర్నర్లను సాధనాలుగాఉపయోగించుకొంటు న్నారనే వాదనకు బలాన్నిస్తోంది.

## వేద భారతావనిలో ప్రముఖుడు యాజ్ఞవల్కుడు

### కార్తీక శుక్ల దశమి యాజ్ఞవల్క్య జయంతి



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

వందేహం మంగళాత్మానం భాస్వంతం వేద విగ్రహమ్, యాజ్ఞవల్క్యం ముని శ్రేష్ఠం జిష్ణుం హరి హర ప్రభుమ్, జితేంద్రియం జితక్రోధం సదా ధ్యాన పరాయణమ్, ఆనందనిలయం వందే యోగానంద మనీశ్వరమ్ ఏవం ద్వాదశ నామాని త్రికాలే యః పఠే న్నరఃబీ యోగీశ్వర ప్రసాదేన విద్యావాన్ ధనవాన్ భవేత్...

యాజ్ఞవల్క్య మహర్షి ప్రాచీన వేద భారతావనిలో ప్రముఖుడు. ఉపనిషత్తుల్లో ముఖ్యంగా కనిపించే యాజ్ఞ వల్క్యుడు శతపథ బ్రాహ్మణం (బృహదారణ్య కోపనిషత్తు సహా), యాజ్ఞవల్క్య సంహిత, యాజ్ఞవల్క్య స్మృతి రచించాడు. పూర్వం కురుపాంచాల దేశంలో గంగానదీ తీరాన చమత్కార పురం అనే నగరంలో ఉండే యజ్ఞవల్క్యుడు అనే మహర్షి, ఆయన భార్య సునందలకు జన్మించినవాడే యాజ్ఞ వల్క్యుడు. యాజ్ఞవల్క్యుడు భాష్కలుడి దగ్గర రుగ్వేదాన్ని, జైమిని మహర్షి దగ్గర సామవేదాన్ని, అరుణి దగ్గర అధర్వణ వేదాన్ని నేర్చుకున్నాడు. వైశంపాయన మహర్షి దగ్గర యజుర్వేదాన్ని నేర్చుకున్నాడు. అయితే యాజ్ఞవల్క్యుడికి అహంకారం, విద్యామదం లాంటివి కలిగాయి. ఆ విషయాన్ని గురువు గ్రహించాడు. యాజ్ఞవల్క్యుడిలో నానాటికీ విద్యామదం అధికం అయింది. అది ఆత్మాభిమానమని యాజ్ఞవల్క్యుడు అనుకున్నాడు. ఓ రోజున వైశంపాయనుడు తన మేనల్లుడు అధర్మమార్గంలో సంచరిస్తున్నాడని తెలుసుకొని కోపం పట్టలేక కాలితో అతడిని తన్నాడు. బ్రాహ్మణుడిని కాలితో తన్నటం బ్రహ్మహత్యతో సమానమని ధర్మశాస్త్రాలు చెప్పిన విషయాన్ని వైశంపాయనుడు కోపం చల్లారిన తర్వాత గుర్తుకు తెచ్చుకున్నాడు. ఇక ఆ పాపాన్ని ఎవరు పోగొడతారా అని మదన పడసాగాడు. ఆ విషయాన్ని గమనించిన యాజ్ఞవల్క్యుడు గురువు దగ్గరగా వెళ్ళి ఆ పాపాన్ని పోగొట్టడం తనవల్ల తప్ప మరెవరివల్లా కాదని గర్వంగా అన్నాడు. తనపాపం పోవటం అటుంచి అంతటి కష్టకాలంలోను శిష్యుడు అంత గర్వంగా మాట్లాడటం గురువుకు కోపం తెప్పించింది. ఇక తాను ఎలాంటి విద్యలు అతడికి నేర్పబోనని, అప్పటిదాకా నేర్పిన వాటి నన్నింటినీ కక్కి (ఏవీ గుర్తుంచు కోకుండా మరిచిపోయి) వెళ్ళిపొమ్మని అన్నాడు. గురు ద్రోహానికి అదే తగిన శిక్ష అని అన్నాడు. అయితే అప్పటికి యాజ్ఞవల్క్యుడు తాను ఆత్మాభిమానం పేరున గర్వభావాన్ని కలిగివున్నానని తెలుసు కొన్నాడు. క్షమించమని గురువును వేడుకొన్నా లాభం లేకపోయింది. అయితే తనవంతు బాధ్యతగా యాజ్ఞవల్క్యుడు తన తపోబలంతో గురువుకు సంక్రమించిన బ్రహ్మహత్యా దోషాన్ని పోగొట్టి తాను నేర్చుకొన్న వేదాలను అక్కడే రక్తరూపంలో కక్కి వెళ్ళి పోయాడు. అయితే ఎంతో విచిత్రంగా యాజ్ఞవల్క్యుడు విసర్జించినదాన్ని కొన్ని తిత్తిరి పక్షులు గ్రహించి, అవి తిరిగి ఆ వేదసారాన్ని పలికిన పలుకులే తైత్తిరీయోపనిషత్తుగా ప్రసిద్ధికెక్కాయి. గురువు దగ్గర నేర్చుకున్నదంతా అక్కడే వదిలివేసిన యాజ్ఞ వల్క్యుడు ఆత్మస్థైర్యంతో సూర్య భగవానుడిని ఆరాధించి ఆయన కరుణకు పాత్రుడై శుక్ల యజుర్వేదాన్ని నేర్చుకున్నాడు. తర్వాత సరస్వతీదేవిని ఉపాసించి సమస్త విద్యలూ అభ్యసించాడు. ఉత్తమోత్తమ విద్యాధిపతిగా యాజ్ఞవల్క్యుడు పేరుతెచ్చు కున్నాడు. కణ్వుడు లాంటి ఉత్తమ శిష్యులు ఆయన దగ్గర శిక్షణ పొందాడు. ఒకసారి జనకుడు యాగం చేస్తూ మహర్షులందరినీ ఆహ్వానించాడు. యాజ్ఞవల్క్యుడికి ఆహ్వానం వెళ్ళింది. అలా మహర్షు లందరూ రాగానే జనకుడు మీలో ఎవరు గొప్ప విద్యా వంతులైతే వారొచ్చి ఇక్కడున్న ధనరాశులను తీసుకు వెళ్ళవచ్చు అని అన్నాడు. రుషు లంతా ఒకరిముఖాలు ఒకరు చూసుకొని తామందుకు అర్హులం కామను కొంటూ ఊరకనే కూర్చున్నారు. యాజ్ఞవల్క్యుడు మాత్రం లేచి తన శిష్యులను పిలిచి ఆ ధనరాశులను తన ఇంటికి తీసుకు వెళ్ళమని ఆజ్ఞాపించాడు. యాజ్ఞవల్క్యుడి ధైర్యాన్ని చూసిన తర్వాత అతడితో శాస్త్ర విషయాల్లో పోటీకి దిగి యాజ్ఞ వల్క్యుడిని అనర్హుడిగా నిరూ పించేందుకు చేసిన ప్రయత్నం ఫలించక పోవడంతో జనకుడు ఆ రుషిని గొప్పగా పూజించి సత్కరించాడు. జనకునికి ఆయన అనేక ఆధ్యాత్మిక విషయాలను వివరించి చెప్పాడు. ఓ రోజున విశ్వావసుడు అనే గంధర్వుడు యాజ్ఞవల్క్యుడి వద్దకు వచ్చి, తత్త్వాన్ని ఉపదేశించమని కోరి ఎంతో నేర్చుకొని యాజ్ఞవల్క్య దంతటి గొప్పవాడు మరొకడు లేడని ఆ మహర్షికి ప్రదక్షిణ నమస్కారాలు చేసి వెళ్ళి పోయాడు. అనంతరకాలంలో ఆ రుషి గృహస్థాశ్రమాన్ని స్వీకరించాడు. ఆ రోజుల్లో కతుడు అనే ఒక రుషి ఉండేవాడు. ఆయనకు కాత్యాయని అనే పేరున్న కూతురుండేది. ఆమెను యాజ్ఞవల్క్యుడి కిచ్చి పెళ్ళిచేశారు పెద్దలు. అయితే మిత్రుడు అనే పేరున్న ఒక బ్రాహ్మణుడి కుమార్తె, పండితురాలైన గార్గి అనే ఆమె శిష్యురాలు అయిన మైత్రేయి యాజ్ఞవల్క్యుడిని వివాహ మాడాలని పట్టుబట్టింది. అప్పటికే అతడికి కాత్యాయనితో వివాహం కావటంతో పెద్దలకు ఏంచేయాలో అర్థంకాలేదు. గార్గి ఈ సమస్యకు సమాధానాన్ని వెతికింది. మైత్రేయిని కాత్యాయనికి పరిచయంచేసి ఆ ఇద్దరూ ఎంతో స్నేహంగా ఉండేలా చేసింది. కాత్యాయని, మైత్రేయి ఒకరిని విడిచి మరొకరు ఉండలేని స్థితికి వచ్చారు. అప్పుడు గార్గి అసలు విషయాన్ని కాత్యాయనికి చెప్పింది. కాత్యాయని కూడా మైత్రేయి కోరికను మన్నించి యాజ్ఞ వల్క్యుడితో వివాహాన్ని జరిపించింది. అలా యాజ్ఞ వల్క్యుడికి ఇద్దరు భార్యల య్యారు. రుషులంతా యాజ్ఞ వల్క్యుడి లోని విద్యా వైభవాన్ని, యోగ ప్రాభవాన్ని గుర్తించి మాఘశుద్ధ పూర్ణిమ నాడు యోగీంద్ర పట్టాభిషేకం చేశారు. అతను ఋషులకు తెలియజేసిన విషయాలే యోగశాస్త్రమని యోగ యాజ్ఞవల్క్య మనీ ప్రసిద్ధికెక్కాయి. యాజ్ఞవల్క్యుడు భార్యలకు తత్త్వమునుపదేశించి సన్యసిం చాడు. ఆయన పేర ఒక స్మృతి ఉంది.



## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం




' ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుట కు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు...

-ఎడిటర్

# ఆధునిక వైద్యంలో ఫార్మసిస్ట్‌లతో రోగి భద్రత

### 62వ జాతీయ ఫార్మసీ సప్తాహం: 19-25 నవంబర్ 2023




చికిత్సా బృందంలో మెడికల్ ప్రాక్టిషనర్ లకు యోగ్యులైన సహచరులు ఫార్మసిస్ట్ లు. అవసరమైన ఔషధాలు సమకూర్చి, ఔషధాలకు సంబంధించిన సమగ్ర సమాచారం అందించేది ఫార్మసిస్ట్ లు. ముడి ద్రవ్యాలు మొదలుకొని వితరణ వరకు ఉత్పత్తి అన్ని దశలు, నిలువ విధానం, ఔషధాల నాణ్యత, పనితనం, మోతాదు ప్రమాణం, పార్శ్వ ప్రభావాలు, పరస్పర చర్యలు వంటి అనేక విషయాలలో వారు విజ్ఞానం కలిగి ఉంటరు. ఔషధ చికిత్సలో తప్పులు దొర్లితే దుష్పరిణామాలు వాటిల్లి, రోగికి హాని జరుగవచ్చు. రోగి భద్రతయే చికిత్సా బృందానికి ప్రథమ ప్రాధాన్యత! 50 శాతం రోగులు మందులను ప్రిస్క్రిప్షన్ లో వ్రాసినట్లు వాడుకోరు. 60 శాతం మంది చెప్పిన సూచనలను తప్పుగా అర్థం చేసికొంటున్నరు. వైద్యశాలలలో 50 శాతం ఔషధ చికిత్స తప్పిదాలు – రోగులు తాము ఇంతకు ముందు వాడుతున్న మందుల వివరాలు తెలుపనందున – జరుగుతున్నయి. ప్రిస్క్రిప్షన్ ను సమీక్ష చేయటం ద్వారా 66 శాతం చికిత్సాపరమైన దోషాలు తగ్గినట్లు జర్నల్ ఆఫ్ అమెరికన్ మెడికల్ అసోసియేషన్ (2003) తెలిపింది. ఔషధ దుష్పరిణామాలు, ఔషధ అంతరచర్యలు గణనీయంగా తగ్గినట్లు బ్రిటిష్ జర్నల్ ఆఫ్ క్లినికల్ ఫార్మకాలజీ (2014) వ్రాసింది. ఔషధ చికిత్సను సమన్వయం చేసినందువల్ల వ్యత్యాసాలను 84 శాతం సవరించగలిగినట్లు అమెరికన్ జర్నల్ ఆఫ్ హెల్త్ సిస్టమ్ ఫార్మసీ (2007) నివేదించింది. ఔషధ చికిత్స నిర్వహణ వల్ల ఔషధ అనుపాలన, చికిత్సా ఫలితాలు మెరుగు పడినట్లు జర్నల్ ఆఫ్ మానేజ్డ్ కేర్ అండ్ స్పెషాలిటీ (2019) గుర్తించింది. మంత్రనం వలన ఔషధ అనుపాలన 28 శాతం పెరిగిందని జర్నల్ ఆఫ్ జనరల్ ఇంటర్నల్ మెడిసిన్ (2018) వెల్లడించింది. సహయోగిత్వ ఆరోగ్య రక్షణ బృందాల వల్ల ఔషధీయ తప్పిదాలు తగ్గి, చికిత్సా ఫలితాలు మెరుగు పడ్డాయని జర్నల్ ఆఫ్ ఇంటర్ ప్రొఫెషనల్ కేర్ (2013) చెప్పింది. ఇదంతా ఫార్మసిస్ట్ పరిధిలోని వ్యవహారం. రోగి భద్రత దృష్ట్యా అంతర్జాతీయంగా ఫార్మస్యూటికల్ కేర్ కు ప్రాధాన్యత పెరిగింది. మన దేశంలో ఆరోగ్యరంగ వ్యవస్థలు ఫార్మసిస్ట్ ల విస్తృత పరిజ్ఞానాన్ని వినియోగించు కోకుండ, ఔషధాలు సమకూర్చే వరకు పరిమితం చేస్తున్నయి. విషాదం ఏమిటంటే, అది కూడా చాలా వరకు అనర్హుల చేతిలో జరుగుతున్నది. అందువల్ల రోగులకు జరుగుతున్న నష్టం అపారం. అందుకే ఇండియన్ ఫార్మస్యూటికల్ అసోసియేషన్ (ఐ పి ఎ) 62 వ జాతీయ ఫార్మసీ సప్తాహం సందర్భంగా "జాయిన్ ఫార్మసిస్ట్స్ టు ఎన్స్యూర్ పేషంట్ సేఫ్టీ" అనే నినాదాన్ని ఎంపిక చేసింది. ఇండియన్ ఫార్మస్యూటికల్ అసోసియేషన్ దేశంలోని ఫార్మసిస్ట్ లు అందరికీ ప్రాతినిధ్యం వహిస్తున్న సంస్థ. ఐ పి ఎ 1939 లో ఏర్పాటు అయింది. ఫార్మసిస్ట్ ల పక్షాన ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి సలహాలు ఇస్తున్నది, మార్గదర్శనం చేస్తున్నది. వ్యవస్థలకు అవగాహన కల్పిస్తున్నది, ప్రజలను చైతన్యం చేస్తున్నది. ఇండియన్ జర్నల్ ఆఫ్ ఫార్మస్యూటికల్ సైన్సెస్, ఫార్మా టైమ్స్ తదితర పత్రికలు ప్రచురిస్తున్నది. ప్రభుత్వం 1940 లో డ్రగ్స్ చట్టం, 1948 లో ఫార్మసీ చట్టం తెచ్చింది. డ్రగ్స్ చట్టం ప్రకారం డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్, ఫార్మసీ చట్టం ప్రకారం ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఏర్పడినయి. దేశంలో ఫార్మసిస్ట్ ల సంఖ్య చాలినంత లేనందువల్ల వృత్తి చాలా వరకు అన్యాక్రాంతం అయింది. ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (పి సి ఐ) ఫార్మసిస్ట్ ల సంఖ్య పెంచటమే పరిష్కారమని భావించింది. ఆ దిశగా కృషి చేసి సఫలీకృతం అయింది. ఫార్మసీ కళాశాలలు నెలకొల్పటానికి అనుమతులు ఇచ్చి ప్రోత్సహించింది. ఇప్పుడు పరిశ్రమకు కావలసిన బి ఫార్మ్/ ఎం ఫార్మ్ పట్టభద్రులు లభిస్తున్నరు. కమ్యూనిటీ ఫార్మసీ (మెడికల్ షాప్స్) వైపు ఉన్నత విద్యార్హతలు ఉన్నవారు అంతగా ఆసక్తి కనపరచ నందున డి ఫార్మ్ ను కొనసాగిస్తున్నది. హాస్పిటల్ ఫార్మసీ సేవల ప్రమాణాలు పెంచటానికి ఫార్మ్ డి కోర్స్ ప్రారంభించింది. ప్రభుత్వ అధినేతలు, ఉన్నత అధికారుల అవగాహన రాహిత్యం, మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా/ నేషనల్ మెడికల్ కౌన్సిల్ అభిజాత్యం వల్ల ప్రజలు ఫార్మసిస్ట్ ల సేవలను సద్వినియోగం చేసుకోలేని దుస్థితి దాపురించింది. కేంద్ర ప్రభుత్వం కొన్ని చట్టాల సవరణ, కొన్నింటి రద్దుకు పూనుకొన్నది. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం సవరణ వల్ల మరింత సరళీకరణ జరిగి ఫార్మసీ వృత్తి పలుచబడింది. ఫార్మసీ చట్టం చేసి 75 ఏండ్లు అయినా సరిగా అమలుకు నోచుకోలేదు. తాజాగా దానిని రద్దు చేయటానికి నేషనల్ ఫార్మసీ కమిషన్ బిల్ తెర మీదికి వచ్చింది. ఫార్మసీ విద్యావంతులలో నిరుద్యోగం సమస్యగా మారింది. ఈ దశలో ఐ పి ఎ, ఆరోగ్యరంగ నిపుణులు, ప్రభుత్వం, పౌర సమాజం పరిష్కార మార్గాలు వెతుక వలసి ఉన్నది. ముఖ్యంగా ఫార్మసిస్ట్ లు క్రియా శీలకంగా ఉండాలె. ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రభుత్వం అన్ని వైద్య కళాశాలలు, వైద్యశాలలలో హాస్పిటల్ అండ్ క్లినికల్ ఫార్మసీ డిపార్ట్మెంట్స్ నెలకొల్పాలె. ఫార్మసీ డైరెక్టరేట్ ఏర్పాటు చేసి ఔషధ వ్యవహారాలు అన్ని దాని పరిధిలో చేర్చాలె. ఔషధాలు ఉన్న అన్ని చోట్లా ఫార్మసిస్ట్ లను నియమించాలె. స్వయం ఉపాధి కోరుకొనే వారికి సహకరించాలె. వినియోగ దారుల సంఘాలు ఔషధ వితరణ విధిగా ఫార్మసిస్ట్ ద్వారా జరిగేటట్లు దృష్టి సారించాలె. కమ్యూనిటీ ఫార్మసీ యజమానులు అదనపు ఫార్మసిస్ట్ లను నియమించుకొని క్లయెంట్ లకు నాణ్యమైన సేవలు అందించాలె. ఫార్మసిస్ట్ లు స్వయం ఉపాధి మార్గాలు అన్వేషించాలె. స్టార్ట్ అప్ పరిశ్రమలు పెట్టాలె. మోడల్ ఫార్మసీలు ప్రారంభించి ప్రజలకు ఔషధాల వినియోగంపై కౌన్సెలింగ్, ఆరోగ్య విద్య, వ్యాధుల గుర్తింపు, దీర్ఘకాలిక వ్యాధుల నిర్వహణ, వ్యాక్సినేషన్ వంటి సేవలు అందుబాటు లోనికి తేవాలె. సోషియల్ ఫార్మసీ వైపు ఫార్మసిస్ట్ లు ఇంత వరకు రాలేదు. కెరీర్ గా ఎన్నుకొన తగిన మంచి భవిష్యత్తు ఉన్న రంగం సోషియల్ ఫార్మసీ. ప్రాథమిక ఆరోగ్య సేవలు అందించి సోషియల్ ఫార్మసిస్ట్ లు ప్రజల మన్నన పొందగలరు. ఔషధాల ద్వారా సంపూర్ణ స్వస్థత సురక్ష సాధించాలంటే ఫార్మసిస్ట్ ల భాగస్వామ్యం తప్పనిసరి.




(వ్యాసకర్త ఇండియన్ ఫార్మస్యూటికల్ అసోసియేషన్ జీవితకాల సభ్యుడు)

-డాక్టర్ రాపోలు సత్యనారాయణ
9440163211

## సైనికుల ఎంపిక



ఒక రాజు తన సైనికులను అందరినీ సమావేశ పరచి ఈ రోజు నేను మీకు చెప్పబోయే రహస్యం ఇంత వరకు మన మంత్రికి కూడా తెలియనిది. మన కారాగారం క్రింద ఒక రాజ్యాన్ని ఒక తరం పాటూ పోషించ గల సంపద దాచి ఉంచాను. నా తదనంతరం మీరు దాన్ని సమానంగా పంచుకోండి అంటూ చెప్పి సమావేశాన్ని ముగించారు. వారిలో సుభాహుడు మాత్రం రాజు వద్దకు వెళ్ళి" రాజా మీరు ఇలాంటి రహస్యమును అందరి ముందు చెప్పడం ఎంతటి ప్రమాదానికి దారి తీస్తుందో తెలుసా!" అంటూ బాధపడ్డాడు. అతన్ని మరేం ఫర్వాలేదు అంటూ వెళ్ళమన్నారు రాజు గారు. కొన్ని రోజుల తరువాత సైనికులతో కొంత మంది రాజు పై తిరుగుబాటు చేయాలని నిర్ణయించారు. కానీ అది ప్రాణాలకు ప్రమాదం అని భావించి వారిలో కొందరు ఏదో ఒక నేరము మోపుకొని కారాగారానికి వెళ్ళి అక్కడ ఉన్న నిదిని కనిపెట్టి మిగిలిన వారికి తెలియకుండా అనుభవించాలని అనుకున్నారు. ఒకరిద్దరు నేరం మోపుకోని చరసాలకు వెళ్ళారు. వారు నిధి ఎక్కడ ఉంది అనే విషయాన్ని ఎన్ని రోజులు ప్రయత్నం చేసినా కూడా గుర్తించ లేక పోయారు. ఆ క్రమంలోనే వారికి బండడు అనే గజ దొంగ పరిచయం అయ్యాడు. ఆ నిధి ఎక్కడ ఉందో, దాన్ని ఎలా సోంతం చేసుకోవాలో తనకు బాగా తెలుసన్నాడు. ఆ నిధికి ఒక రహస్య మార్గం ఉందని దాని ద్వారం దగ్గర నిలబడి ఏ మాత్రం అపద్ధం చెప్ప కుండా తనతో పాటుగా నిధి ఆశించిన వారి వివరాలు ఒక్కరు చెబితే చాలు దాని మార్గం తెరుచుకుంటుంది. ఇప్పటి వరకు కేవలం రాజు మాత్రమే అందులో ప్రవేశించే వాడు అన్నాడు. ఆ మాటలు విన్న వీరు కారాగారం శిక్ష పూర్తి చేసుకొని బయటకు వచ్చి వీరితో పాటు నిధిని కాజేయాలనుకున్న వారితో కలసి ముఖ ద్వారం దగ్గర నిలబడి నిధిని దొంగతనం చేయాలనుకున్న వారి వివరాలు అన్నీ చెప్పారు. ఎంత సేపటికీ ద్వారం తెరుచుకోలేదు. కొద్దిసేపటికి ద్వారం తెరుచుకుంది అందులో నుంచి రాజు గారు తన మంత్రి, సైన్యాధిపతితో కలసి అక్కడికి వచ్చారు. "మీరందరూ ఇక్కడున్న ప్రజలకు ఉపయోగించాలని చెప్పిన నిధిని నా తదనంతరం తీసుకొంటే కొద్దిమంది మాత్రం వద్దన్నారు. మీలాంటి అత్యాశపరులు మాత్రం దాన్ని కాజేయలనుకున్నరు. మీలాంటి వారు రాజ్యానికి పనికి రారు, అంతేకాదు అపయకరం కూడా, అందుకే మిమ్మల్ని తక్షణం విధుల నుండి తీసివేసి, ఇప్పుడు నేను చెప్పిన కారాగారం లోనే మిమ్మల్ని బందిస్తాను. అలాగే రాజ్య అభివృద్ధి ని కోరుకొనే యువతను ఇప్పుడే సైన్యంలో చేర్చుకుంటారు. రాజు గారి పరిపాలనా విధానం చూసిన ప్రజలు జయ జయ ధ్వానాలు చేస్తూ రాజుగారిని మెచ్చుకున్నారు.

సింగంపల్లి శేష సాయి కుమార్,
రాజంపేట

prajamantalau daily pages (22-11)_times of varha main (13-2).qxd 11/22/2023 1:40 AM Page 4



## బాధ్యతాయుతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలి

**జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా**



**భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ 21 (ప్రజామంటలు):** ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకం అని బాధ్యతా యుతంగా, నిబద్ధతతో పిఓ ఏపిఓ ఓపిఓలు సమన్వయంతో ఎన్నికల నిబంధనల ప్రకారం విధులు నిర్వ హించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. మంగళ వారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు చేయవలసిన విధులపై మాస్టర్ ట్రైనర్స్ చే నిర్వహించిన 2వ లెవెల్ శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పాల్గొని వారికి పి.పి టి. ద్వారా శిక్షణా తరగతుల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఓటింగ్ ప్రారంభంలో తీసుకోవలసిన జాగ్రత్తలు మాక్ పోలింగ్ నిర్వహించే విధానంలో జాగ్రత్తలు తీసుకోవాలని అలాగే సంభందిత పోలింగ్ అధికారులు ఫామ్ 22 ను క్షుప్తంగా ఒకటికి 10 సార్లు చదివి తప్పులు లేకుండా సరిచూసుకోవాలని అన్నారు. ట్రైనింగ్ పొందే అధికారులు సందేహం ఉన్నట్లయితే వారికి మరొకసారి అవగాహన కల్పిస్తామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్లు మరియు ప్రెసైనింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ పునర్నిర్మానానికి మహేశ్వర, వెంకటేశ్వర ట్రేడర్స్ అధినేతలు రూ. 1,00,116 విరాళం



**కొడిమ్యాల నవంబర్ 21 ( ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రంలో పున: నిర్మాణం జరుగుతున్నశ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయమునకు వ్యాపారరీత్యా కరీంనగర్ లో స్థిరపడిన మహేశ్వర ట్రేడర్స్, వెంకటేశ్వర ట్రేడర్స్ అధినేతలు కొమురవెల్లి విజేందర్-పద్మ పెద్ద కుమారుడు, కోడలు: సందీప్-రాశి వీరి కుమారులు దీరన్, చిన్నోడు, చిన్న కుమారుడు కోడలు: శ్రీకాంత్-శ్రావణి కూతురు: కొమురవెల్లి సంగీత ల కుటుంబం ఆలయ నిర్మాణంనకు మహ రాజపోషకులుగా 1,00,116 రూపాయలు ఆలయ నిర్మాణం కొరకై విరాళంగా అందజేశారు. ఆలయ నిర్మాణానికి ఆర్థికంగా సహకరించిన కుటుంబానికి అర్చ కులు నాగరాజు రమేష్ స్వామి వారి తీర్థ ప్రసాదములు అందజేసి మంగళ శాసనములతో ఆశీర్వదించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న దాతలకు వారి కుటుంబ సభ్యులకు గ్రామస్తుల, భక్తుల, నిర్మాణ కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## అదనపు బ్యాలెట్ రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

**జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా**



**భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ 21 (ప్రజామంటలు):** రాజకీయ పార్టీ ప్రతినిధుల సమక్షంలో అదనపు బ్యాలెట్ యూనిట్ల మొదటి రాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా తెలిపారు. మంగళవారం ఐ.డి.ఓ.ఓ లోని మినీ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతి నిదుల సమక్షంలో భూపాలపల్లి నియోజకవర్గంలో 23 మంది ఎమ్మెల్యే అభ్య ర్థులు ఎన్నికల బరిలో ఉన్నందున ఎన్నికల కమిషన్ వారి ద్వారా కేటా యించబడిన అదనపు బ్యాలెట్ యూ నిట్ మొదటి రాండమైజేషన్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా నిర్వహించారు. భూపాలపల్లి నియోజక వర్గంనకు సంబంధించిన అదనపు బ్యాలెట్ యూనిట్లు 396 పారదర్శకంగా ఎన్ ఐ.సి హైదరాబాద్ రూపోందించిన సాఫ్ట్ వేర్ వినియోగిస్తూ ఆన్లైన్లో మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ అందరి సమక్షంలో పూర్తి చేసామని తెలిపారు. అనంతరం భూపాలపల్లి నియోజక వర్గం లోని వివిధ రాజకీయ పార్టీ ప్రతిని ధులు అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి ఈవీఎం గోదాం భద్రత ను పరిశీలించినారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీసీ సంక్షేమ సంఘం నేత జన్మదిన వేడుకలు

**హుజురాబాద్ నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఇంగిలే రామారావు**

**జమ్మికుంట నవంబర్ 21 (ప్రజామంటలు):** జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం గారి జన్మదిన వేడుకలు జమ్మికుంట లోని డిసిఎంఎస్ కాంప్లెక్స్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఇంగిలే రామారావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ.... ప్రముఖ వ్యాపారవేత్త విద్యావేత్త విజ్ఞానాన్ని అందరికీ పంచాలి అన్న సంకల్పంతో స్కూళ్లను స్థాపించి పేదవారికి కూడా అందుబాటులో వైద్యం అందించాలని చూసిన మహా మనిషి సత్యం ని కొనియాడం జరిగింది. ఆర్. కృష్ణయ్య అడుగుజాడల్లో నడుస్తూ ఉద్యమాలకు ఊపిరి పోస్తున్న నాయకులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లేష్, మల్లయ్య, తుక్కారావు స్వామి, మోహన్, తిరుపతి, శ్రీనివాస్, రాకెష్, తిరుపతి తదితర నాయకులు పాల్గొన్నారు.



# మంథనిలో నీలి విప్లవం

**బహుజన వాదంతో బీఎస్పీ హోరు**

**ప్రచారంలో దూసుకుపోతున్న ఏనుగు జోరు**





**భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ 21 (ప్రజామంటలు):** గతంలో ఎన్నడూ లేని విధంగా మంథని నియోజక వర్గంలో చతుర్ముఖ పోటీ నెలకొనగా, బరిలో నిలిచిన అభ్యర్థులు ఎవరికి వారే తమదైన శైలిలో ప్రచారం సాగిస్తుండగా తన సుదీర్ఘమైన నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవంతో తొలిసారి అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచిన చల్లా నారాయణ రెడ్డి అందరికి భిన్నంగా ప్రచారంలో దూసుకుపోతున్నారు. బీఎస్పీ పార్టీ నీలి జెండా కు మంథనిలో వెల్లునుకుని ఉన్న బహుజన వాదంకు తోడుకావడంతో మంత్రపురిలో నీలి జెండా రెపరెపలాడు తోంది. బీఎస్పీఅసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళ వారం చల్లా రామగిరి మండలం కేకే నగర్ (వెంకట్రావ్ పల్లి), సుందిల్ల, ముస్త్యాల, సింగిరెడ్డి పల్లి గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. తండోప తండాలుగా తరలి వచ్చి బహుజన వాదానికి మద్దతు పలికారు. ఈ సందర్భంగా నారాయణ రెడ్డి మాట్లాడుతూ.... స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాల దాటినా ఇంకా మంథని నియోజకవర్గంలో చాలా మంది ప్రజలు సరైన ఇండ్లు లేక పరదాలు కట్టుకొని జీవనం గడుపుతున్నారని, మన ఓట్లతో గెలిచిన నాయకులు మాత్రం విలాసవంతమైన జీవితం గడుపుతున్నారని అన్నారు. మంథని నియోజకవర్గ ప్రజలు, ఓట్లు వేసి బిక్ష పెడితే వాళ్ళు మాత్రం వేలాది ఎకరాల భూములు, లక్షల కోట్ల రూపాయలు సంపాదించుకొని మళ్ళీ మనల్ని గొర్రెల్లాగా మన ఓట్లను కొనుక్కొని మళ్ళీ గెలవాలని డబ్బుల పెట్టెలతో సిద్ధంగా ఉన్నారని ఈసారి మీరంతా ఏకమై మీకోసమే వచ్చిన నన్ను ఓటు తో ఆశీర్వదించి అసెంబ్లీకి పంపితే నియోజకవర్గంలో ఏ ఒక్క గ్రామంలో కూడా గుడిసెలు ఉండనియనని గుడిసెలు లేని ప్రాంతంగా చేస్తానని హామీ ఇచ్చారు. ఆ ఇద్దరి దొంగలకు మన ఓటు అనే ఆయుధంతో బుద్ది చెప్పాలని పేదలను నమ్మించి దళిత బంధు, గృహలక్ష్మి వంటి పథకాలు ఇప్పిస్తామని లక్షలాది రూపాయలు పేదల నుండి వసూళ్లు చేసారని ఒకప్పుడు ఎద్దు అడుగు భూమి లేని వాళ్ళు లక్షల కోట్లు అక్రమంగా సంపాదించి, మళ్ళీ మోసం చేయడానికి వస్తున్నారని మోసపోతే గోసపడతా మని అన్నారు. ఒక్క అవకాశం ఇచ్చి నన్ను ఎమ్మెల్యేగా గెలిపించిన వెంటనే పేద ప్రజలు ఇండ్లు, కార్పొరేటర్ స్థాయిలో వైద్య కళాశాలలు, కార్పొరేట్ స్థాయిలో పాఠశాలలను నిర్మించే దిశగా పనిచేస్తా అన్నారు. మంథని నియోజక వర్గంలో నిరుద్యోగంతో వేలాది మంది యువతి, యువకులు ఉద్యోగాలు లేక అల్లాడిపోతున్న ఏ ఒక్క నాయకుడు పట్టించుకోలేదని, నిరుద్యోగ యువతీ, యువకులు నియోజకవర్గంలో పరిశ్రమలు తీసుకువచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. మీ అమూల్య ఓట్లను ఏనుగు గుర్తు మీద ఓటు వేసి నన్ను గెలిపించండని నేను ఎమ్మెల్యేగా కాకుండా మీ సేవకుడిగా, మీ కొడుకుగా మీకు పని చేస్తానని అన్నారు.

## కోతులనడుమ గ్రామంలో కాంగ్రెస్ నాయకుల ఇంటింటా ప్రచారం



**ఎల్కతుర్తి నవంబర్ 21 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలం కోతుల నడుమ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అందించే 6 గ్యారెంటీలని గ్రామ ప్రజలకు తెలియజేస్తూ ఇంటికి ప్రచారం చేస్తూ హుస్నాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మన పొన్నం ప్రభాకర్ అన్న చేతి గుర్తుకే మన ఓటు వేసి గెలిపించాలని నేడు ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, ఎస్సీ సెల్మండల అధ్యక్షులు ఎల్తూరి రత్నాకర్, ఐవైటసి హుస్నాబాద్ నియోజకవర్గం నాయకులు ఎర్రోళ్ల చైతన్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధతకు ముందుకు వచ్చిన బిజెపికే ఎమ్మార్పీఎస్ మద్దతు



**జగిత్యాల నవంబర్ 20 (ప్రజామంటలు):** ఎస్సీ వర్గీకరణ చట్టబద్దత మీద నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం నిర్దిష్టంగా ముందుకు వచ్చిన తరుణంలో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి కి సంపూర్ణ మద్దతు తెలపాలని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యవర్గ సమావేశం తీర్మానం చేసింది. ఇటీవల జరిగిన జాతీయ సమావేశంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఈ నిర్ణయాన్ని ప్రకటించారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో జగిత్యాల నియోజకవర్గం ఇన్చార్జి బోనగిరి కిషన్ మాదిగ అధ్యక్షతన విలేకర్ల సమావేశం నిర్వహించడం జరిగింది. మహాజన ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ దుమాల గంగారాం మాదిగ కో కన్వీనర్ బెజ్జంకి సతీష్ మాదిగ హాజరై మాట్లాడుతూ మహాజననేత మందకృష్ణ మాదిగ ఆదేశాల.మేరకు జగిత్యాల జిల్లాలో మూడు కోరుట్ల ధర్మపురి జగిత్యాల నియోజక వర్గాలలో బిజెపి అభ్యర్థులకు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకత్వం మరియు నియోజకవర్గ మండల స్థాయి నాయకులందరూ కూడా బిజెపి కి మద్దతుగా ప్రచారం చేయవలసిందిగా కోరుతా ఉన్నాం. బిజెపి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా మాదిగ, ఉపకులాల బాంధవులందరూ ప్రచారంలో శ్రమించాల్సిందిగా జిల్లా కమిటీ నుంచి పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ధర్మపురి నియోజకవర్గ ఇంచార్జ్ చిర్ర లక్ష్మన్, నియోజకవర్గ కో కన్వినర్ మీసాల సాయిలు, సారంగాపూర్ ఇంచార్జ్ మీసాల చంద్రయ్య, జశ్వంత్, గణేష్ రాజేష్, అభి సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ లు ఏకం కావాలి

**ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దొంగల రాజేందర్**



**భూపాలపల్లి ప్రతినిది నవంబర్ 21 (ప్రజామంటలు):** తెలంగాణకు బిసి ముఖ్యమంత్రి కావాలంటే బీసీ సామాజిక వర్గాలన్ని ఏకం కావాలని బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దొంగల రాజేందర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మంగళవారం ఆయన భూపాలపల్లి బిజెపి అభ్యర్థి కీర్తిరెడ్డి కోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... బీసీలు అందరూ బీసీ ముఖ్యమంత్రి కి సపోర్ట్ చేస్తున్న బిజెపికి మద్దతు తెలిపాలని కోరారు. కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలు బీసీలకు ఈ ఎన్నికల్లో సముచిత స్థానం కల్పించకపోగా అధిక శాతం ఉన్న బీసీలను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించకపోవడం దారుణం అన్నారు బీసీలంతా ఏకమై బీసీలను చిన్నచూపు చూస్తున్న కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలకు బుద్ధి చెప్పి బిజెపిని అధిక మెజార్టీలతో గెలిపించాలని కోరారు బిజెపి మాత్రమే బీసీ, ఎస్సీ, ఎస్టీలకు సముచిత స్థానం కల్పిస్తుందని అన్నారు. బీసీలకు గౌరవిస్తున్న బిజెపిని బీసీ సామాజిక వర్గం గుర్తించాలని అన్నారు. ఈ ఎన్నికల్లో అధికారంలోకి వస్తే బీసీ ముఖ్యమంత్రిగా బిజెపి ప్రకటించినందున బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గం అంతా కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు బిజెపి తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టడం ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాకరాణి నాగమల్లిక, మల్లీశ్వరి, రేగళ్ల రవీందర్ కంచం నరసింహమూర్తి, మనోహర్ రెడ్డి, ఆవుల సంతోష్, తాండ్ర హరీష్, వట్టెం తిరు పతి, సిలువేరి కార్తీక్ అన్రాజ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## శత చండి యాగ పండితుడు 'తీగుల్ల విషు శర్మ' కు సన్మానం



**జగిత్యాల నవంబర్ 21 (ప్రజామంటలు):** ఈ నెల ప్రథమారంభంలో పద్మనాయక కళ్యాణ మండపంలో, ప్రముఖ పౌరాణిక వేద పండితులు తీగుల్ల విషు శర్మ ఇటీవలి కాలములో ఎక్కడ జరగని విధంగా అంగరంగ వైభవంగా, నిర్విఘ్నంగా శత చండీ యాగము నిర్వచించారు. లక్ష్మీగణేశ మందిరము నిర్వాహకులు, సత్సంగ్ సభ్యులు, మాతలు, యాగములో సేవలందించిన, కార్యకర్తలు విషు శర్మ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోటగిరి శ్రావణ్ కుమార్, జిల్లా ప్రభాకర్, యాదగిరి మారుతి రావు, సామాజిక కార్యకర్త, తవుటు రామచంద్రం తదితరులు పాల్గొన్నారు.

## బీర్ పూర్ మండల పలు గ్రామాలలో కార్నర్ మీటింగ్

**పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి డా.సంజయ్ కుమార్**



**బీర్పూర్ నవంబర్ 21 (ప్రజామంటలు):** మండలము లోని తుంగూరు, కోల్వాయి, రేకుల పల్లి, తాళ్ళ ధర్మారం, కోమన్ పల్లి, చిన్న కొలవాయి గ్రామాలలో కార్నర్ మీటింగ్ లో భాగంగా ఆయా గ్రామాలలో కార్నర్ మీటింగ్ లో పాల్గొని ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించి కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ప్రజలను కోరారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. గ్రామాలకు 50 మంది యువకులు బిజెపి కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి డా. సంజయ్ కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. అనంతరం జై సంజయ్ అన్న పాటల సీడి ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే. వెంట గ్రామ, మండల ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన పచ్చునూరి కరుణాకర్



**భీమదేవరపల్లి నవంబర్ 21 (ప్రజామంటలు):** భీమదేవరపల్లి గ్రామంలో రోడ్ షోలో పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ఎస్సీ సెల్ జిల్లా సహాయ కార్యదర్శి పచ్చునూరి కరుణాకర్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ దళితులకు దళిత బంధు, బీసీ బంధు, డబుల్ బెడ్ రూమ్, ఉద్యోగ అవకాశాలు అని 10 సం.ల ఊరించి చేసింది ఏమీ లేదని అన్నారు. బిఆర్ఎస్ ను మళ్లీ గెలిపిస్తే రాష్ట్రాన్ని అమ్ముతారని అన్నారు. అనంతరం పొన్నం సమక్షంలో 50 మంది పైగా యువకులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు పోలు సాయి చందు, ఎల్కపల్లి రామారావు, కొదురుపాక మొగిలి, చిట్టెంపల్లి చిరంజీవి, గంగిరెడ్డి సురేష్, సురుగురి విష్ణు, జైపాల్, గుండేటి శివాజీ, రవీందర్, సాతురి నరసయ్య, సదానందం, శ్రీనివాస్ 50 మందితో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ అధ్యక్షులు తాళ్లపల్లి సదానందం, మార్పాటి శ్రీనివాస్ రెడ్డి, మాచర్ల సదానందం, డబ్బా శంకర్, మాచర్ల కుమారస్వామి, చాగంటి వెంకటేశ్వర్లు, పోలు పరమేష్, తిరుపతి, డ్రైవర్ వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

**పొన్నం ప్రభాకర్ మాజీ ఎంపీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన పచునూరి కరుణాకర్**

భీమదేవరపల్లి గ్రామంలో రోడ్ షోలో పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో పచ్చునూరి కరుణాకర్ బిఆర్ఎస్ ఎస్సి ఎస్ఎల్ జిల్లా సహాయ కార్యదర్శి పార్టీరాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ రోడ్ షోలో మాట్లాడుతూ.... టిఆర్ఎస్ పార్టీ పది సంవత్సరాలు ఏమీలేదని దళితులకు దళిత బందని డబుల్ బెడ్ రూమ్ అని 10 సంవత్సరాల ఊరించి చేసింది ఏమీ లేదని మాట్లాడారు. ఉద్యోగాలు లేవు. దళిత బందు లేదు. డబల్ బెడ్ రూమ్ లేవు. బీసీ బందు లేదు. బిఆర్ఎస్ పార్టీ. ఈ రాష్ట్రంలో మళ్లీ గెలిపిస్తే రాష్ట్రాన్ని అమ్ముతారని వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులు పోల్సాయి చందు, ఎల్కేపల్లి రామారావు, కొదురుపాక మొగిలి, చిట్టెంపల్లి చిరంజీవి, గంగిరెడ్డి సురేష్, సురుగురి విష్ణు, సరుగురు జైపాల్, గుండేటి శివాజీ, గుండేటి రవీందర్, సాతుర్ నరసయ్య, సదానందం, శ్రీనివాస్, 50 మందితో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ అధ్యక్షులు తాళ్లపల్లి సదానందం, మార్పుల శ్రీనివాస్ రెడ్డి, మాచర్ల సదానందం, డబ్బా శంకర్, మాచర్ల కుమారస్వామి, చాగంటి వెంకటేశ్వర్లు, పోల్ పరమేష్, తిరుపతి, డ్రైవర్ వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.

prajamantalau daily pages (22-11)_times of varha main (13-2).qxd 11/22/2023 1:40 AM Page 5



# కాంగ్రెస్‌కు ఓటు వేస్తే అభివృద్ధికి దూరమే

సింగరేణి నిర్వాసితులకు
బీఆర్ఎస్ సర్కార్‌తోనే న్యాయం
యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం
సిరిపురం బ్యారేజీని టూరిజంగా తీర్చిదిద్దుతా
కేసీఆర్ పాలనలోనే అభివృద్ధి...
సంక్షేమ ఫలాలు సాధ్యం...
నాలుగేండ్ల అభివృద్ధి..
నా సేవలు మీ కళ్ల ముందే ఉన్నయ్
ఆదరించి ఆశీర్వదిస్తే ఇచ్చిన మాటను
నిలబెట్టుకుంటా
ఎన్నికల ప్రచారంలో
బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్





**భూపాలపల్లి ప్రతినిధి నవంబర్ 21 (ప్రజామంటలు):** ఎన్నికలు వస్తే ఆగమై ఆలోచన చేయకుండా ఓటు వేసి అమూల్యమైన ఓటు వృధా చేసుకోవద్దని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఆయన మంథని మండలం అక్కెపల్లి, మల్లేపల్లి,సిరిపురం,బెస్తపల్లి గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌కు ఘనస్వాగతం పలికారు. అడుగడుగునా మహిళలు మంగళ హారతులతో బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గత ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేసి ఐదేండ్ల కాలాన్ని వృధా చేసుకున్నామనే మంథని ప్రజలు గ్రహించారని, ఏ గ్రామానికి వెళ్లినా సీఎం కేసీఆర్ పాలనను స్వాగతిస్తూ బీఆర్ఎస్‌పార్టీకి అండగా నిలుస్తామని చెబుతున్నారని అన్నారు. 2014లో తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తే నాలుగేండ్లు ఎంతో అభివృద్ధి చేశానని, 2018లో కాంగ్రెస్‌కు ఓటు వేసి ఐదేండ్ల అభివృద్ధిని దూరం చేసుకున్నామని అన్నారు. ఆనాడు ఎమ్మెల్యేగా సింగరేణి ప్రబావిత గ్రామాల్లోని నిర్వాసితుల సమస్యలు పరిష్కరించామని, ఆర్అండ్ ఆర్ ప్యాకేజీలు, ఎక్స్ గ్రేషియ లాంటివి ఇప్పించిన చరిత్ర తనదేనని అన్నారు. సింగరేణి సంస్థ కోసం భూములు ఇండ్లు త్యాగం చేసిన నిర్వాసితులను గత ప్రభుత్వాలు ఏనాడు పట్టించుకోలేదని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత అ దికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభు త్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే న్యాయం జరిగిందన్నారు. అక్కెపల్లి గ్రామాన్ని ఇంకా సంస్థ స్వాధీనం చేసు కోలేదని, కొన్ని సమస్యలు ఉన్నాయని, వాటిని పూర్తి స్థాయిలో పరిష్క రిస్తామన్నారు. నిర్వాసితుల పక్షాన నిలబడి సింగరేణి అధికారులతో పోరాటం చేశా మని, అదే విధంగా అక్కెపల్లి నిర్వాసి తుల కోసం అవసరమైతే పోరాటం చేస్తామని అన్నారు. సింగరేణి ఓసీపీల్లో ఈ ప్రాంతానికి చెందిన నిరుద్యోగ యు వతకు ఉ ద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇ చ్చారు. అదే విధంగా సిరిపురం బ్యారే జీని టూరిజంగా తీర్చిదిద్ది ఇక్కడి యువ తకు ఉపాధి అవకాశాలు మెరుగుపర్చుతామన్నారు. అంతేకా కుండా ప్రాజెక్టులో చేపలు పెంచి ఈ ప్రాంతంలోని ముదిరాజ్‌లు, రైతులు, మత్స్యకారులు పట్టుకునే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. బ్యారేజీతో కొన్ని ఇబ్బందులు ఉన్నా వాటిని పరిష్కరించేలా చూస్తామ న్నారు. ఒకవైపు టూరిజంలా రూపుది ద్దుకుంటే సందర్శకుల తాకిడి పెరుగు తుందని, తద్వారా ఉపాధి అవకాశాలు లభిస్తాయని, అలాగే మత్స్య సంపద పెరిగితే ఆయా వర్గాలకు సైతం ఉపాధి లభిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో మన తరాలు బ్యారేజీ ప్రతిఫలాలు అనుభవిస్తారని ఆయన చెప్పారు. గత తొమ్మిదేండ్ల కాలంలో బీఆర్ఎస్ ప్రభు త్వం, సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నారని, రాష్ట్రంలో మూడోసారి ప్రభుత్వం రాగానే మరిన్ని పథకాలు అమలు చేస్తామన్నారు. ఇ ప్పటికే 24గంటల కరెంటు, రైతు బీమా, రైతుబంధు, కళ్యాణలక్ష్మి, పించన్‌లు అందిస్తున్నామని, సీఎం కేసీఆర్ మూడోసారి కాగానే పింఛన్‌లు, రైతుబంధు పెంపు, రైతుబీమా తరహాలో కేసీఆర్ బీమా, సౌభాగ్యలక్ష్మిపేరిట ప్రతి గృహి ణీకి ఇంటి అవసరాలకు రూ.3 వేలు, రూ.400 లకే గ్యాస్ సిలండర్ అందించనున్నట్లు ఆయన చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సీఎం కేసీఆర్ పాలనలోనే అభివృద్ధి, సంక్షేమ ఫలాలు సాధ్యమవుతాయన్నారు. అనేక ఏండ్లు పరిపాలన చేసిన కాంగ్రెస్ పాలకులు ఏనాడు ప్రజల అవసరాల గురించి ఆలోచన చే యలేదని, ఇంత గొప్ప పథకాలు అమ లు చేయాలని చూడలేదన్నారు. ఈనాడు సీఎం కేసీఆర్ పథకాలు అమలు చేస్తుంటే మేం చేస్తామంటూ ఆరు అబద్దపు పథకాలతో మన ముందుకు వస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ పథకాలతో పాటు తాను సొంతంగా కొన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని అన్నారు. పేదింటి ఆడబిడ్డలకు పెండ్లి, హైదరాబాద్ లో చదువుకునే పేద విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించి పైసా ఖర్చు లేకుండా చదవిస్తానన్నారు. అలాగే గృహలక్ష్మి పథకం ద్వారా ఇండ్లు మంజూరీ చేయించి మూడు లక్షలతో పాటు తాను కొంత సాయం చేసి ఇంటి నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చారు. ఐదేండ్లు అవకాశం ఇస్తే ఏమీ చేయ నోళ్లు మళ్లీ ఓట్ల కోసం మన వద్దకు వస్తున్నారని, వాళ్ల మాటలు నమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు. తనను ఆదరించి ఆశీర్వదిస్తే ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటానని, ఐదేండ్లు మీ సేవకుడిలా పనిచేస్తానని హామీ ఇచ్చారు.

## కారు గెలుపు కోసం 'పొలంగట్లల్లో' దళిత నేతల ప్రచారం



**భీమదేవరపల్లి నవంబర్ 22 (ప్రజామంటలు):** దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ గెలుపు కోసం, విస్తృతంగా మంగళవారం వ్యవసాయ పంట పొలాల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. పది సంవత్సరాల పరిపాలనలో మచ్చలేని మంచి మనిషి సతీష్ కుమార్ లాంటి వ్యక్తిని ముచ్చటగా మూడోసారి గెలిపించుకొని గెలిపించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు పోవాలని ఓటర్లను కోరారు. మండలంలో మంగళ వారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళపల్లి, భీమదేవరపల్లి, వంగర కాశ కాలనీ , రంగయ్యపల్లి, గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో డ్యాగల సారయ్య, కండే సుధాకర్, రేణికుంట్ల బిక్షపతి, నాగిళ్ల చందర్, తాళ్లపెల్లి మధుకర్, పార్నందుల సురేష్, కాదాస్ ప్రవీణ్ పాల్గొన్నారు.

## పొన్నం ప్రభాకర్‌కు తెలంగాణ అంబేద్కర్ సంఘం సంపూర్ణ మద్దతు



**భీమదేవరపల్లి నవంబర్ 21 (ప్రజామంటలు):** తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతరాజు లాల్లయ్య, రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ లు కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇస్తామని ఆ సంఘం నాయకులు తెలిపారు. తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర అత్యవసర సమావేశాన్ని భీమదేవరపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేశారు. ప్రస్తుతం జరుగుతున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో అంబేద్కర్ సంఘం ముఖ్యపాత్ర వహించాలని నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం దళితులను మోసం చేసిందని, దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని లేకుంటే తల నరుక్కుంటానని పబ్లిక్ మీటింగులో చెప్పిన ముఖ్యమంత్రి మాటతప్పి తానే కుర్చీలో కూర్చున్నాడన్నారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని మోసం చేశాడని, దళిత బంధు పేరుమీద దళితులను మోసం చేసి దళిత ఇవ్వకుండా మోసం మోసం చేశాడని విమర్శించారు. తెలంగాణ ఉద్యమంలో పోరాడిన వ్యక్తి, బీసీ నాయకుడు పొన్నం ప్రభాకర్ కు స్వచ్ఛందంగా మద్దతు ఇవ్వాలని నిర్ణయించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్పాలా ప్రకాష్, రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం, రాష్ట్ర కార్యదర్శి తందూరి ఎల్లయ్య, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు జేరిపోతుల అంజన్న, హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అంబాల ఆనందము, తాళ్లపల్లి జగన్మోహన్, భీమదేవరపల్లి మండల ఇన్చార్జ్ తాళ్లపల్లి ఐలయ్య, అక్కన్నపేట మండల కన్వీనర్ జాల రవీందర్, భీమదేవరపల్లి మండల కన్వీనర్ తాళ్లపల్లి అశోక్, సిద్దిపేట జిల్లా కార్యదర్శి గడిపే ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు ఆకునూరి వెంకట రాజం, జిల్లా నాయకులు. జేరిపోతుల విజయ్, వినోద్ కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



26న జగిత్యాల పట్టణంలోని వాణీ నగర్ గీత విద్యాలయం గ్రౌండ్లో సీఎం కేసిఆర్ బహిరంగ సభ కార్యక్రమం సందర్భంగా సభా స్థలి వద్ద ఏర్పాట్లను స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్సీ ఎల్ రమణ. ఆయన వెంట డిఎస్పీ వెంకట స్వామి, సీఐ నటేష్, పట్టణ బి ఆర్ ఎస్ అధ్యక్షులు గట్టు సతీష్ , కౌన్సిలర్ జుంబర్తి రాజ్ కుమార్ నాయకులు సమిండ్ల శ్రీనివాస్, అడువాల లక్ష్మణ్, ఓల్లెం మల్లేశం,వొద్ది రామ్ మోహన్, బ్రహ్మండభేరీ నరేష్, ఆరుముల్ల పవన్ తదితరులు

## గౌడ కులస్తులందరూ బిఆర్ఎస్ వైపే మొగ్గు



**ఎల్కతుర్తి నవంబర్ 21 (ప్రజామంటలు):** మాయ మాటలు చెప్పే పున్నం ప్రభాకర్ గౌడ్ కులంలో చిచ్చుపెట్టడం మానుకోవాలి తస్మాత్ జాగ్రత్త మాయదారి మల్లిగాని మాటలు కూడా ఎవరు నమ్మరు అని గౌడ సంఘం కులస్తుల ఏకీభావం. ఎల్కతుర్తి మండల కేంద్రంలోని హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయి గౌడ ప్రజా ప్రతినిధులు అందరూ ఎల్కతుర్తిలో సమావేశమై గీత కార్మికులందరూ బిఆర్ఎస్ వైపే మొగ్గు చూపుతున్నారని ఎల్కతుర్తి సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ మాట్లాడుతూ.... పొన్నం ప్రభాకర్ ఎంపీగా ఉన్న సమయంలో గీతా కార్మికుల కోసం ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. తన ఎంపీ ల్యాండ్స్ నుండి ఏ ఒక్క నియోజకవర్గంలో అయినా గౌడ కులస్తుల కులదైవము ఎల్లమ్మ గుడి నిర్మాణాలకు నిధులు కేటాయించారో తెలుపాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా తన వ్యవసాయ భూమిలో ఈత తాడి చెట్లను తొలగించిన యజమానులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులు చేస్తే అతను భూస్వాముల వైపు కొమ్ముకాశాడని గీతా కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. ఒడితల సతీష్ కుమార్ కుల భవనాలకు, ఎల్లమ్మ గుడి నిర్మాణాలకు, సాయం కోసం వెళితే తన సొంత డబ్బులు సాయం చేశాడని అలాంటి వ్యక్తిని కాదని అవసరానికి వాడుకుని వదిలేసే పొన్నం ప్రభాకర్ కు మద్దతు ఇవ్వమని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తాడి చెట్లపై రకం కట్టకుంటే 'మోకు, ముత్తాడు' గుంజుకు వెళ్లేవారు అని తెలిపారు. అదే బిఆర్ఎస్ హయాంలో రకం మొత్తం మాఫీ చేస్తూ నీరా షాపులు ఏర్పాటు చేశారని తెలిపారు. అలాగే వైన్సులల్ల గౌడ కులస్తులకు 20 శాతం రిజర్వేషన్ కల్పించారని తెలిపారు. ఏ ఒక్కరోజు కూడా గౌడ కులస్తుల కొరకు పట్టించుకునే పాపాన పోలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ కుల సంఘ నాయకులు బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్, భీమదేవరపల్లి జెడ్పిటిసి వంగ రవీందర్ గౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు రాజేశ్వరి, అనురాధ, మాజీ జెడ్పిటిసి సభ్యురాలు శ్రీపతి రమ, మండల గౌడ సంఘ అధ్యక్షులు రవీందర్ సమ్మయ్య గౌడు, ఐలయ్య గౌడ కులస్తులందరూ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సమ్మయ్య గౌడ్, సాంబమూర్తి గౌడ్, ప్రభాకర్ గౌడ్, రావుల లక్ష్మణ్ గౌడ్, పబ్బు రవీందర్ గౌడ్, రావుల రవి గౌడ్, దూలం సుధాకర్ గౌడ్, బిఆర్ఎస్వి వినయ్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, విక్రమ్ గౌడ్, శివ గౌడ్, కేకే గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారత అవగాహన



**కోరుట్ల నవంబర్ 21 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కోరుట్ల లోని పలు కళాశాలలు రశ్మిధర్ తేజ డిగ్రీ కళాశాల, రామకృష్ణ డిగ్రీ కళాశాల మరియు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మహిళ సాధికారత టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మహిళలు ఆర్థిక అభివృద్ధికి మరియు స్కిల్ డెవలప్మెంట్ గురించి మహిళల హక్కులు అధికారాల గురించి వివరిస్తూ, మహిళా సాధికారత కోసం ఎలా పాటుపడాలో చెప్పడం జరిగింది. అలాగే మహిళలకు జరిగే హింస గురించి వాటి పరిష్కారం గురించి కూడా చెప్పడం జరిగింది, టోల్ ఫ్రీ నెంబర్స్ గురించి కూడా వివరించడం జరిగింది.18 సంవత్సరాల నిండిన వారికి ఓటు హక్కు వినియోగం దాని ప్రయోజనాలు గురించి వివరించడం జరిగింది. మహిళలకు సంబంధించిన ప్రాజెక్టుల గురించి వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో డీహెచ్ఈడబ్ల్యూ టీం కో ఆర్డినేటర్ కే. అశ్విని టీమ్ మెంబర్స్ కే. గౌతమి., ఎం. హేమశ్రీ మరియు కళాశాల ప్రిన్సిపల్, కళాశాల బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మూడు గంటల కరెంటు కావాలా?

**మూడు పంటలు కావాలా...?: మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్**



**జమ్మికుంట నవంబర్ 21 (ప్రజామంటలు):** హుజురాబాద్ పట్టణంలో బిఆర్ఎస్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్. మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడ లేని 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్న కేసీఆర్ ను గెలిపిస్తారా మూడు గంటలు కరెంటు ఇచ్చే రేవంత్ రెడ్డి కి ఓటు వేస్తారా? అని అన్నారు. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కూడా 24 గంటల కరెంటు మీ గుజరాత్ లో ఇస్తున్నారా చెప్పాలని అన్నారు. హుజరాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విలేకరుల సమావేశంలో అన్నారు. ఈ కార్యక్రమంలో ఎడవెల్లి కొండాల్ రెడ్డి, కొలిపాక శ్రీనివాస్, వర్ధినేని రవీందర్ రావు, సోషల్ మీడియా కన్వీనర్ తులసి లక్ష్మణమూర్తి, తాల్లపెళ్ళి శ్రీనివాస్, కొలిపాక సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## చిగురుమామిడి మండలం సమగ్ర అభివృద్ధి,

# గోదావరి నీళ్లతో సస్యశ్యామలం చేసాం

చిగురుమామిడి పట్టణంలో హరీష్ రావు,
బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ రోడ్ షో
కేసిఆర్ చావు నోట్లో తలపెట్టి తెలంగాణ తెచ్చిండు
తెలంగాణ భద్రతకు కేసిఆర్ భరోసా
సతీష్ కుమార్ ను మరొకసారి గెలిపించండి
ఈ అభివృద్ధి ఇలాగే కొనసాగుతుంది
కరెంటు కావాలంటే కారుకు ఓటెయ్యండి
హరీష్ రావు
సతీష్ కుమార్‌కు మద్దతుగా
బీఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు



**చిగురుమామిడి నవంబర్ 21 (ప్రజామంటలు):** చిగురు మామిడి మండల కేంద్రంలో మంత్రి హరీష్ రావు, బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్, బీఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జ్ మాజీమంత్రి పెద్దిరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర యువనేత ఇంద్రనీల్ లతో కలిసి ఐఓసి పెట్రోల్ పంపు నుండి చిగురుమామిడి బస్టాండ్ చౌరస్తా వరకు వేలమంది గులాబీ శ్రేణులు, ఒగ్గడోలు, కోలాటాలు, డప్పు చప్పుళ్ళు, బతుకమ్మలు, బోనాలతో మహిళలు, యువకులు కదిలి రాగా రోడ్ షోలో పాల్గొని ప్రసంగించారు. హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ 2014, 2018లో ఆశీర్వదించారు నియోజకవర్గాన్ని వేల కోట్లతో అభివృద్ధి చేశాను ముమ్ముందు నియోజకవర్గ అభివృద్ధిపై స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళుతున్నా ఈనెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి హుస్నాబాద్ ఎమ్మెల్యేగా మూడవసారి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎలక్షన్లప్పుడు కనబడే టూరిస్టులను నమ్మవద్దని గుట్టలు మాయం చేసేందుకు ప్రతిపక్ష పార్టీ నాయకులు కుట్రలు చేస్తున్నారని వారి కుట్రలకు గురికావద్దని ప్రజానీకానికి తెలిపారు. హరీష్ రావు మాట్లాడుతూ సతీషన్న గెలుపు ఖాయం అయిందని అందరివాడు, పేదల పక్షపాతి, చదువుకునే పిల్లలకు అన్నం పెట్టి, ఆకలి తీర్చాడు. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటాడు, నియోజకవర్గానికి రోడ్లు, విద్య, వైద్య మౌలిక సదుపాయాల రంగాలలో అభివృద్ధి చేసిండు ఆశీర్వదించండి అని కోరారు. ఎలక్షన్లు అంటే మూడురోజుల పండుగ కాదు, ఐదేళ్ల భవిష్యత్తు అని ఉమ్మడి రాష్ట్రంలో ఏ విధంగా ఉండే, ఇప్పుడు తెలంగాణ ఎలా అభివృద్ధి జరిగింది ప్రజలలో చర్చ పెట్టాలని, కాంగ్రెస్, ఎర్రజెండా పార్టీల ఎమ్మెల్యేలు ఉన్నప్పుడు ఏ అభివృద్ధి చెందలేదని సతీషన్న ఎమ్మెల్యేగా హుస్నాబాద్ రెవెన్యూ డివిజన్ అయింది, అన్ని ప్రభుత్వ కార్యాలయాల ఐఓసీ బిల్డింగ్ ఓపెన్ చేసుకున్నాం, ప్రభుత్వ ఆస్పత్రి సామర్థ్యాన్ని పెంచుకున్నాం, అవసరమైన నిధులు తెచ్చుకున్నామని, చిగురుమామిడి మండలానికి గోదావరి నీళ్లు తెచ్చానని ఇంకా మిగిలిన అన్ని గ్రామాలకు ఎన్నికల తర్వాత గోదావరి జలాలు అందిస్తానని చెరువులు ఎండాకాలంలో మత్తడులు దుంకుతున్నాయి పుష్కలంగా పంటలు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో మహిళా సమైక్య, వివిధ సామాజిక భవనాలు నిర్మించుకున్నామని, తెలంగాణ రాష్ట్రంలో గ్రామ సౌభాగ్యం విలసిల్లుతున్నదని గ్రామ గ్రామానికి రోడ్లు, మురుగునీటి కాలువలు, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, విద్యుత్ సబ్‌స్టేషన్లు, గ్రామ పంచాయతీ భవనాలు నిర్మించుకుందామని దేశంలో 55 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ పాలనలో లేని అభివృద్ధి గడిచిన 9ఏళ్లలో చేసి చూపించామని హరీష్ రావు అన్నారు. కర్ణాటకలో 5 గ్యారంటీలు అని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ బోల్తా పడ్డది ఇప్పుడు మనకు 6 గ్యారంటీలు అని వస్తున్నారు వారి మాటలు విని ఆగం కావద్దని ప్రజానీకానికి హరీష్ రావు విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే కర్ణాటక ప్రజలు మేము ఆగమయినం. చిగురు మామిడి మండల ఆసుపత్రిని అప్గ్రేడ్ చేస్తామని అలాగే ఓగులాపూర్ గ్రామ సమస్య స్వయంగా మీ ఊరికి వచ్చి నేను పరిష్కరిస్తానని ఆర్ఆర్ ప్యాకేజీ కావాల్నా, మీ భూములు మీకు కావాల్నా, మీ పిల్లలకు ఉద్యోగాలు కావాలన్నా మీరే నిర్ణయించుకోండి. మీరు ఏది చెప్తే అది సతీషన్న నేను మీకు చేసి పెడతామని గ్రామస్తులకు హరీష్ రావు భరోసానిచ్చారు. రుణమాఫీ ఆపింది. కాంగ్రెస్ వాళ్లేనని ఇప్పటివరకు 14 వేల కోట్లు రుణమాఫీ చేశాము. మిగిలిన 4000 కోట్లు ఎలక్షన్ల తర్వాత కచ్చితంగా చేస్తామని హరీష్ రావు మాటిచ్చారు. హుస్నాబాద్ ఎమ్మెల్యేగా సతీష్ కుమార్ ను మూడవసారి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని నియోజకవర్గ ప్రజలకు పేరుపేరునా హరీష్ రావు తెలియజేశారు. హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ కు మద్దతుగా చిగురుమామిడి మండలం వివిధ గ్రామాల నుండి వందలాది మంది వివిధ పార్టీల నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి గులాబీ కండువా కప్పి హరీష్ రావు, సతీష్ కుమార్ పార్టీలోకి ఆహ్వానించారు.

prajamantalau daily pages (22-11)_times of varha main (13-2).qxd 11/22/2023 1:40 AM Page 6



# జాతీయస్థాయి కరాటే పోటీల్లో సత్తా చాటిన ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు

**48 పథకాలు సాధించి బెస్ట్ టీం కప్ సాధించిన జిల్లా క్రీడాకారులు**




**జగిత్యాల నవంబర్ 21 (ప్రజామంటలు):** కరీంనగర్ లోని అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 17,18,19 తేదీలలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో 15 రాష్ట్రాలకు చెందిన 1500 మంది క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీలలో జగిత్యాల ఒకినావా మార్షల్ ఆర్ట్ అకాడమీ కి చెందిన 54 మంది క్రీడాకారులు పాల్గొని 48 పథకాలు సాధించారని జగిత్యాల జిల్లా స్పోర్ట్స్ కరాటే – డో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు కటా మరియు కుమితే (ఫైట్) సబ్ – జూనియర్, జూనియర్, క్యాడేట్, సీనియర్ బాలుర, బాలికల కటా, కుమితే (ఫైట్) విభాగల్లో విశేష ప్రతిభ కనబర్చి పథకాలు సాధించిన విద్యార్థులను సినీహీరో సుమన్, కరాటే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఈ శ్రీనివాస్, చైర్మన్ వసంత్ కుమార్, సీనియర్ మాస్టర్ ఎం. లింగయ్య, జిల్లా అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్, అనంతుల కాంతారావు, తిరుమల నరేష్, రాపర్తి రాము, ఆముద సంతోష్, గొల్లపల్లి శృతి తదితరులు అభినందించారు.

**హుస్నాబాద్ అసెంబ్లీలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా గద్ద సతీష్ కుమార్ యాదవ్**

# ఆశీర్వదించండి - ఆదరించండి



**భీమదేవరపల్లి నవంబర్ 21 (ప్రజామంటలు):** రానున్న అసెంబ్లీ ఎన్నికలలో హుస్నాబాద్ నియోజకవర్గం నుండి మండలానికి చెందిన కొప్పూరు గ్రామస్తుడు, యువకుడు గద్ద సతీష్ కుమార్ యాదవ్ ఇండిపెండెంట్ గా పోటీ చేస్తూ తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలలో యువతకు ప్రాధాన్యం పెరుగుతున్న దృష్ట్యా యువత కూడా రాజకీయాల్లోకి అడుగుపెట్టేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు. అయితే రాజకీయ పార్టీల నుండి యువత వచ్చినప్పటికీ వారంతా రాజకీయ అనుభవం ఉన్న కుటుంబాల నుండి వచ్చిన వారే కావడం గమనార్హం. గద్ద సతీష్ కుమార్ యాదవ్ ఓ మధ్యతరగతి వ్యవసాయ కుటుంబం నుండి వచ్చి, ఎలాంటి పొలిటికల్ బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఎన్నికల బరిలో దిగుతున్నారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ తాను నామినేషన్ వేయకుండా తనపై అధికార పార్టీ నాయకులు ఎన్నో ఒత్తిళ్లు తెచ్చారన్నారు. ప్రచార రథానికి కూడా ఏన్నో అడ్డంకులు సృష్టించారని వాపోయారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలలో నిలవడం తన హక్కుని ఆ హక్కు కోసమే పోరాడి, ఎన్నికల బరిలో నిలుచుంటున్నానని అన్నారు. నిరుద్యోగ యువతగా తనను ఆశీర్వదించి, ఆదరించి గెలిపించాలని హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజలను కోరారు.

# విద్యార్థులు పంపిన 'రాఖీ' కి ఇస్రో అపూర్వ స్పందన

**విద్యార్థుల కృషి ప్రశంసనీయం విద్యాధికారి: గంగుల నరేశం**



**కోరుట్ల పట్టణము నవంబర్ 21 :** ఇటీవల రాఖీ పౌర్ణమి పండగ ను పర్వదినమును పురస్క రించుకొని.పట్టణ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు స్వయంగా తయారు చేసిన రాఖీ ని ఇస్రో చైర్మన్ మరియు చంద్రయాన్ గ్రూపు సభ్యులకు పంపి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఇస్రో బెంగుళూర్ వారు విద్యార్థులు పంపిన రాఖీ ని స్వీకరించి జిల్లా పరిషత్ బాలిక ల ఉన్నత పాఠశాలకి వారి ప్రతి స్పందన ను తపాలా శాఖ ద్వారా అందజేశారు. పై విషయాన్ని పాఠశాల ప్రధానోపా ధ్యాయులు గడిల భూపతి తెలియజేశారు. ఇస్రో అంతరిక్ష పరిశోధన సంస్థ బెంగుళూరు వారు పట్టణ బాలికల పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. నేటి విద్యార్థినీ విద్యార్థులు భవిష్యత్తులో అంతరిక్ష పరిశోధకు లు గా ఎదిగి భారతీయ అంత రిక్ష పరిశోధనకు నాయకత్వం వహించాలని శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాలకు దిన చర్య ( డైరీ ) పుస్తకము, చంద్రయాన్ 3 లాండింగ్ చిత్రములు మరియు ఇస్రో చేసిన పరిశోదన కరపత్రములు అందజేశారు. ఈ సందర్భ0గా మండల విద్యాధికారి గంగుల నరేశం పాఠశాల విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. విద్యార్థుల కృషి ప్రశంసనీయమన్నారు. ఈ కార్య క్రమంలో పాటశాల విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయులు చావ్లా లక్ష్మినారాయణ, చందా నాగరాజు విద్యార్థులు మను జ్యోతి కీర్తన, ఇందు ప్రియ,నందిని. రమణి, ఉష శ్రీ మరియు ఉపాధ్యాయిని, ఉపాద్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# పది రోజులు ఓపిక పట్టండి 'వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే'

**హుజురాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి వొడితల ప్రణవ్**





**జమ్మికుంట నవంబర్ 21 (ప్రజామంటలు):** ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళ వారం జమ్మికుంట మండలంలోని మాచన పల్లి పెద్దంపల్లి, కేశవపూర్, జగ్గయ్య పల్లి గ్రామాలలో హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వడితల ప్రణవ్ ప్రచారం నిర్వహించాడు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ పది రోజు లు ఓపిక పట్టండి అని వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అప్పుడు మీకు న్యాయం జరుగుతుందని మేము ఇచ్చే ఆరు గ్యారెంటీలు మీ బ్రతుకులు మారుస్తాయని చెప్పారు. ఇన్ని రోజులు అధికారంలో ఉన్న అటు బిజెపి ఇటు టిఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలకు ఏమి చేయలేదని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు ప్రవేశపెట్టడంతోటి మా మేనిఫెస్టోను కాపీ కొట్టి మేము కూడా కాంగ్రెస్ పార్టీల ఇస్తామని ప్రజలను మభ్యపెడుతున్నారు. బిజెపి టిఆర్ఎస్ మాటలు నమ్మి మరోసారి మోసపోకండి హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో నన్ను దీవించండి అని ప్రజలను ఉద్దేశించి వేడుకొన్నాడు. ప్రచారంలో తన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర రావు, జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు వెంకన్న, హుజురాబాద్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ సజ్జు, మైనారిటీ నాయకులు ఫయాజ్ దౌలత్ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మారాలి - కాంగ్రెస్ అధికారంలోకి రావాలి

**తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకుందాం**

**ఎమ్మెల్యే అభ్యర్థి పొన్నం ప్రభాకర్**





**భీమదేవరపల్లి నవంబర్ 21 (ప్రజామంటలు):** పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ అభివృద్ధి శూన్యమని హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. భీమదేవరపల్లి మండలంలో పలు గ్రామాల్లో విజయభేరి యాత్ర ప్రచార కార్యక్రమంలో కర్ణాటక మంత్రి నాగేంద్ర, మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, ఎర్రబెల్లి, హవల్దార్ పల్లి, ముత్తారం, కొప్పూరు, విశ్వనాధకాలనీ, భీమదేవరపల్లి, కొత్తపల్లి, ముల్కనూర్ గ్రామాల్లో పొన్నం రోడ్ షో నిర్వహించారు. పలు పార్టీల నుండి కాంగ్రెస్ లోకి చేరిన వారికి పొన్నం కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ప్రభాకర్ కు ప్రతి గ్రామ గ్రామాన ప్రజలు, కార్యకర్తలు, డప్పు చప్పుల్లతో, మహిళలు మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. ప్రచారలో భాగంగా మాజీ ఎమ్మెల్యే అనిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ప్రజలు గోడు విని, జాతీయ పార్టీని పణంగా పెట్టి సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చి తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అని మాయమాటలు చెప్పి మభ్య పెట్టి రెండుసార్లు అధికారం చేపట్టిన కేసీఆర్ తెలంగాణ ప్రజలకు చేసింది శూన్యమని. ఉచిత విద్యుత్ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీనే పని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరోగ్యశ్రీ పథకాన్ని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకున్నారని, ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. విద్యార్థులకు ఫిజు రీయంబర్స్ మెంట్, మహిళలకు పావలా వడ్డీకే రుణాలు అందజేసింది కూడా కాంగ్రెస్ పార్టీనేనని అన్నారు. కాంగ్రెస్ హయాంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ ను ప్రజలు నేరుగా కలిసిన తన సమస్యలు వినించుకున్నారని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం గౌరెల్లి రిజర్వాయర్ అయినా, ఓగులాపూర్ రిజర్వాయర్ ను పక్కా నియోజకవర్గమైన హరీష్ రావు తన ఊరికి తీసుకు వెళ్తుండగా స్థానిక ఎమ్మెల్యే ఏం చేశాడని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గండిపల్లి ప్రాజెక్టులో టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చి పదిహేను తట్టెడుల మట్టి కూడా తీయలేదని తెలిపారు. పొన్నం ప్రభాకర్ ఎంపీగా ఉన్న సమయంలో ప్రాజెక్టు పనులు 70% పూర్తిచేస్తే, 10 ఏళ్లలో టీఆర్ఎస్ 30% కూడా చేయలేకపోయిందిన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రాజెక్టుకు పనులు పూర్తిచేసి హుస్నాబాద్ నియోజకవర్గం ప్రజలకు సాగునీరు అందిస్తామన్నారు. పొన్నంను భారీ మెజార్టీతో గెలిపించి సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలని ప్రవీణ్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, యావత్ తెలంగాణ ప్రజలు ప్రభుత్వం మారాలి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని హుస్నాబాద్ నియోజకవర్గం ప్రజలు ప్రభుత్వాన్ని మార్చాలని చూస్తున్నారని పొన్నం అన్నారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనతో ఏమి జరిగింది లేదన్నారు. అసమర్ధత ఎమ్మెల్యే వల్ల హుస్నాబాద్ నియోజకవర్గం వెనుకబడిపోయిందని, గౌరెల్లి ప్రాజెక్టును పూర్తి చేయని ఎమ్మెల్యేను ఏమనాలో అని అడిగారు. చేతి గుర్తుపై ఓటేసి తనను గెలిపిస్తే హుస్నాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధికి పాటుపడ్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నెరవేర్చబోయే ఆర్ గ్యారంటీ పథకాలను పొన్నం ప్రజలకు వివరించారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతినెల రూ. 2500, రూ. 500 కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరుగుతుందని తెలిపారు. రైతు భరోసా పథకం, గృహజ్యోతి, యువ వికాస పథకాల గురించి వివరించారు. పేదవాళ్లకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవడానికి రూ 5 లక్షల సాయం చేస్తుందని తెలిపారు. వృద్ధులకు రూ. 4 వేల చేయూత పింఛన్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ హాయంలో రేషన్ కార్డులు ఇచ్చాం, ఇందిరమ్మ ఇల్లు ఇచ్చినాం ఆరోగ్యశ్రీ ఇచ్చింది కాంగ్రెస్సే అని అన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణకు ఏమిచ్చాడని ప్రశ్నించారు. ఇచ్చింది బ్రాండి షాపులో తప్ప ఏమీ ఇయ్యలేదు అన్నారు. ఈ కార్యక్రమంలో భీమదేరుపల్లి మండల అధ్యక్షులు చిట్టంపల్లి ఐలయ్య, ఏఐసీసీ సెక్రెటరీ క్రిస్టోఫర్ తిలక్, అసెంబ్లీ ఇన్చార్జి గోపీనాథ్, మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ, మాజీ సర్పంచ్ మంగ రామచంద్రము, ఎస్ఎఫ్ ప్రభాకర్, ఆడెపు వెంకటయ్య, కొత్తకొండ నాగరాజు, తాళ్లపల్లి ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ యువకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# హామీలను మరిచిన నేతకు మళ్ళీ ఓట్లు అడిగే హక్కు లేదు

**ఎన్నికల పాదయాత్రలో బీజేపీ అభ్యర్థి మర్రి**



**సనత్ నగర్ నవంబర్ 21 (ప్రజామంటలు):** ఐదేళ్ళ క్రితం ఎన్నికల హామీలు ఇచ్చిన బీఆర్ఎస్ నాయకులు ఆ తర్వాత వాటిని మరిచిపోయి, తిరిగి మరోసారి తమకు ఓటు వేయమని ప్రజల వద్దకు వచ్చి అడగటం హాస్యస్పదంగా ఉందని సనత్ నగర్ బీజేపీ అభ్యర్థి, మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి విమర్శించారు. మంగళవారం ఆయన సనత్ నగర్ నియోజకవర్గంలోని రాంగోపాల్ పేట డివిజన్ లోని గల్ఫ్ బేకరీ, డీవీ కాలనీ, కృష్ణానగర్ కాలనీ, లక్ష్మీనారాయణ కాలనీ, వెంకట్ రావు కాలనీ, బాపు భాగ్, సింధి కాలనీ, ఏయిర్ లైన్స్ కాలనీ ల్లో ఎన్నికల ప్రచార పాదయాత్రను నిర్వహించారు. ఈసందర్బంగా ఇంటింటికి వెళ్ళి తమకు మద్దతు తెలిపి, కమలం పువ్వు గుర్తుకే ఓటు వేయాలని ఓటర్లను కలసి అభ్యర్థించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... కృష్ణానగర్ కాలనీలో ఐదేళ్ళ క్రితం కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేస్తామని హామినిచ్చి, దాన్ని కేవలం శిలాఫలకానికే పరిమితం చేశారని అన్నారు. అలాగే పీజీ రోడ్డు లో మెయిన్ రోడ్డును మాత్రమే వైట్ టాపింగ్ రోడ్డు వేయడంతో కాలనీల్లోని రోడ్డు లోతట్టుగా మారి, రోడ్డుపై నీళ్ళు నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంకట్రావ్ నగర్ కాలనీ, బాపుభాగ్ కాలనీ, సింధి పార్కు ఎదురుగా వర్షం పడిన ప్రతిసారి వరదనీరు ముంచెత్తుతుందన్నారు. బాపుభాగ్ కాలనీ రోడ్డు అధ్వాన్నంగా తయారైందని, కానీ కోట్లు ఖర్చు పెట్టామని మంత్రి చెప్పుకోవడం వింతగా ఉందన్నారు. చాలా పార్కుల పరిస్థితి అద్వాన్నంగా ఉందన్నారు. ప్రజలు వాస్తవాలను పరిగణలోనికి తీసుకొని బీజేపీ ఓటు వేసి, తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పాదయాత్రలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కర్ణాటకలో కాంగ్రెస్ ఇచ్చిన గ్యారెంటీలన్నీ అమలు చేస్తున్నాం

**కర్ణాటక మంత్రి జి. నాగేంద్ర**



**భీమదేవరపల్లి నవంబర్ 11 (ప్రజామంటలు):** కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో ఇచ్చిన హామీలన్నీ అధికారంలోకి వచ్చిన రెండు నెలల్లోనే సమర్థవంతంగా అమలు చేశామని ఆ రాష్ట్ర యూత్ ఎంపవర్మెంట్, స్పోర్ట్ అండ్ ఎస్టీ వెల్ఫేర్ మంత్రి బి. నాగేంద్ర స్పష్టం చేశారు. మంగళవారం ఆయన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డిలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కర్ణాటకలో తాము రెండు నెలల వ్యవధిలోనే ఇచ్చిన హామీలు అమలు చేశామని ఆయన స్పష్టం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తమ హామీలపై అసత్య ప్రచారాలు చేస్తున్నదని అన్నారు. హిమాచల్ రాష్ట్రం నుండి అయ్యే సరఫరా ఒకరోజు ఆలస్యమైతే తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. తమ రాష్ట్రంలో మహిళలు బస్సులలో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలో హామీలను ఆ ప్రభుత్వం నెరవేర్చడం లేదని తెలంగాణలో బిఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని, తాను విమాన ఖర్చులు భరించి బిఆర్ఎస్ నాయకులను కర్ణాటక కు తీసుకు వెళ్తానని అక్కడ జరిగే అభివృద్ధిని కనులారా చూపెడతానని అన్నారు. ఇందుకోసం బిఆర్ఎస్ నాయకులు వస్తారా అని ఆయన సవాల్ విసిరారు. అంతకుముందు పొన్నం ప్రభాకర్ ప్రచారంలో భాగంగా ఎర్రబెల్లి, ముత్తారం, భీమదేవరపల్లి, విశ్వనాథ కాలనీ, కొప్పూరు, కొత్తపల్లి, ముల్కనూర్ గ్రామాలలో రోడ్ షో నిర్వహించి, తనను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే హుస్నాబాద్ అభివృద్ధిపై శాసనసభలో గళం వినిపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసి సెక్రటరీ క్రిస్టోఫర్ తిలక్, అసెంబ్లీ ఇంచార్జి గోపీనాథ్ ఫలని అప్పన్, హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్తి, మాజి ఎంపి పొన్నం ప్రభాకర్, మాజి ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి పాల్గొన్నారు.

# అడ్లూరి సమక్షంలో కాంగ్రెస్ లో భారీ చేరికలు



**వెల్గటూర్ నవంబర్ 21 (ప్రజామంటలు):** ధర్మపురి నియోజకవర్గంలోని కుమ్మరిపల్లె, బీరుసాని, వెల్గటూర్ కు చెందిన దాదాపు 300 మంది కార్యకర్తలు మంగళవారం కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్ష్మన్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి అడ్లూరి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... తాను ఎన్నికల్లో ఓడిపోయినప్పటికీ నియోజకవర్గ ప్రజల మధ్యనే ఉంటూ ప్రజల సమస్యలపై పోరాడానని, ఈసారి జరగబోయే ఎన్నికల్లో చేతిగుర్తుకు ఓట్లేసి తనను గెలిపించాలని అడ్లూరి కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శైలేందర్ రెడ్డి, మెరుగు మురళి గౌడ్, గంద్ర శ్రీకాంత్ రావు, సందీప్ రెడ్డి, వెంకటేశ్, తిరపతి, ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక నేరాలపై యువత అప్రమత్తంగా ఉండాలి

**సీఎఫ్ఎల్ కౌన్సిలర్ విజయ్ కుమార్**



**కోరుట్ల నవంబర్ 21 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కోరుట్ల లో సి.ఎఫ్.యల్ మేడిపల్లి వారి ఆధ్వర్యంలో రష్మీధర్ తేజ డిగ్రీ కళాశాల రామకృష్ణ డిగ్రీ కళాశా లలలో ఆర్థిక అక్షరాస్యత అవగాహనా సదస్సు నిర్వహించడం జరిగింది. కౌన్సిలర్ విజయ్ కుమార్ మాట్లాడు తూ.... సైబర్ నేరాల పట్ల యువత జాగ్రత్తగా ఉండాలి విద్యార్థి దశ నుంచి పొదుపు పట్ల అవగాహన ఉండాలని, భీమా పథకాలు, నామిని ఉపయోగాలు, వివిధ బ్యాంకింగ్ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్స్, సి.ఎఫ్.యల్ కౌన్సిలర్ నాగేంద్ర ప్రసాద్ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# బీఆర్ఎస్ లో చేరికలు



**మహాదేవపూర్ నవంబర్ 21 (ప్రజామంటలు):** మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన యాదవ సంఘం నేతలు సర్పంచ్ శ్రీపతి బాపు ఆధ్వర్యంలో బీ ఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధు సమక్షంలో బీ ఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గొర్రెల పెంపకదారుల సహకార సంఘం చైర్మన్ మేకల లక్ష్మణ్ తో పాటు సభ్యులు బియ్యం కొమురయ్య, సల్పాల గట్టయ్య స్వామి, రాజు, జాగర కిష్టయ్య, పర్శవేన గట్టయ్య, బియ్యం ఓదెలు, పిడుగు రాజు, పిడుగు దేవేందర్, ములకల మల్లేష్, మేకల రమేష్, మేకల ఓమేష్, మేకల మహేష్, చందు, జక్కుల సంతోష్, ములకల చిన్న మల్లయ్య లు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సల్మాన్ ఖాన్, బీఆర్ఎస్ యువజన మండల అధ్యక్షుడు అలీ ఖాన్, వార్డు సభ్యుడు పోత రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వివేక్ వెంకటస్వామి ఇండ్లపై ఐటి దాడులు శోచనీయం

**గొల్లపల్లి నవంబర్ 21 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి నరసాపురం రవీందర్ మాట్లాడుతూ.... వివేక్ వెంకటస్వామి అనే దళితుడి ఇంటిపై దాడులు చేయడం శోచనీయమని నరేంద్ర మోడీ పక్షపాత వైఖరికి దళితులపై చూపిస్తున్న కపట ప్రేమకు నిదర్శనమని నర్సాపురం రవీందర్ అన్నారు. ఒకపక్క ఆదానీ, అంబానీ లను కాపాడుతూ వారికి కొమ్ముగాస్తు దేశంలో, రాష్ట్రంలో కోట్లకొలది కుంభకోణాలు జరుగుతున్నాయి అని ప్రజలంతా గగ్గోలు పెడుతున్న పట్టించుకోని బిజెపి ప్రభుత్వం వివేక్ వెంకటస్వామి ఇంటిపై ఐటి దాడులు చేపించడం సమంజసం కాదని ఇకనైనా దళితులపై దాడులు ఆపాలని లేకుంటే రానున్న ఎలక్షన్ లో దళితులంతా బిజెపికి తగిన గుణపాఠం చెబుతారని రవీందర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రవీందర్ తో పాటు గోవర్ధన్, శ్రీధర్, రమేష్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి మండలం అభివృద్ధి చేస్తా

## కాంగ్రెస్ ఆరు గ్యారంటీల మాటేమో కానీ 'ఆరు నెలలకు ఒక ముఖ్యమంత్రి మారడం ఖాయం'

### ఆర్థిక మంత్రి హరీష్ రావు



**హుస్నాబాద్ 21 నవంబర్ (ప్రజామంటలు):** హుస్నాబాద్ మండల కేంద్రంలో మంత్రి హరీష్ రావు, బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్, అంబేద్కర్ చౌరస్తాలో వేల మంది గులాబీ శ్రేణులు కదిలి రాగా రోడ్ షోలో పాల్గొని ప్రసంగించారు. హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ.... 2014, 2018లో ఆశీర్వదించారు నియోజకవర్గాన్ని వేల కోట్లతో అభివృద్ధి చేశాను ముందు నియోజకవర్గ అభివృద్ధిపై స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళుతున్నా ఈనెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి హుస్నాబాద్ ఎమ్మెల్యేగా మూడవసారి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. హరీష్ రావు మాట్లాడుతూ ఈ జన ప్రభంజనాన్ని చూస్తూ ఉంటే సతీషన్న గెలుపు ఖాయం అయిందని అందరివాడు, పేదల పక్షపాతి, డిగ్రీ, జూనియర్ కళాశాల పిల్లలకు తన సొంత ఖర్చులతో అన్నం పెట్టి, ఆకలి తీర్చాడు, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటాడు, నియోజకవర్గానికి రోడ్లు, విద్య, వైద్య మౌలిక సదుపాయాల రంగాలలో అభివృద్ధి చేసిండు ఆశీర్వదించండి అని కోరారు. ఎలక్షన్లు అంటే మూడురోజుల పండుగ కాదు, ఐదేళ్ల భవిష్యత్తు అని ఉమ్మడి రాష్ట్రంలో ఏ విధంగా ఉండే, ఇప్పుడు తెలంగాణ ఎలా అభివృద్ధి జరిగింది ప్రజలలో చర్చ పెట్టాలని, కాంగ్రెస్, ఎర్రజెండా పార్టీల ఎమ్మెల్యేలు ఉన్నప్పుడు ఏ అభివృద్ధి చెందలేదని సతీషన్న ఎమ్మెల్యేగా హుస్నాబాద్ రెవెన్యూ డివిజన్ అయింది, అన్ని ప్రభుత్వ కార్యాలయాల ఐఓసీ బిల్డింగ్ ఓపెన్ చేసుకున్నాం, ప్రభుత్వ ఆస్పత్రి సామర్థ్యాన్ని పెంచుకున్నాం, అవసరమైన నిధులు తెచ్చుకున్నామని, కర్ణాటకలో 5 గ్యారంటీలు ఏమయినాయి అని కాంగ్రెస్ ను ప్రశ్నించారు ఇప్పటికే కర్ణాటక ప్రజలు మేము ఆగమయినం మీరు ఆగం కాకండి అని తెలంగాణ ప్రజలను కోరుతున్నారు అప్పుడు బిజెపి అధికారంలో ఉన్నప్పుడు 7, 8 గంటల కరెంట్ వచ్చింది ఇప్పుడు కాంగ్రెస్ గవర్నమెంట్ 3 గంటల కరెంటు ఇస్తుంది అన్ని ధరలు పెంచిర్రు అని బాధపడుతున్నారని కాంగ్రెస్ వాళ్ళని నమ్మితే కైలాసంలో పెద్ద పాము మింగినట్టు అయితది మన పరిస్థితి అని హరీష్ రావు అన్నారు. వ్యవసాయానికి ఎన్ని గంటలు కరెంటు అవసరమో తెలియని వ్యక్తి పిసిసి అధ్యక్షుడు అయ్యాడని హరీష్ రావు ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల మాటేమో కానీ ఆరు నెలలకు ఒక ముఖ్యమంత్రి మారడం ఖాయమని గతి లేని సంసారం చేయవచ్చు కానీ శృతి లేని సంసారం చేయలేమని హరీష్ రావు అన్నారు. ప్రతి ఇంటికి వెళ్ళండి ప్రజలలో చర్చ పెట్టండి, 2023 బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టో అంశాలను అందరికీ వివరించాలని బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## గొల్లపల్లి మండల కేంద్రంలో రోడ్ షో

### ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి లక్ష్మణ్ కుమార్



**గొల్లపల్లి నవంబర్ 21 (ప్రజామంటలు):** పదేళ్ల సీఎం కేసీఆర్ పాలనలో ధనవంతులు మరింత ధనవంతులయ్యారని, పేదలు మరింత నిరుపేదలయ్యారని, నిరుపేదల జీవితాల్లో వెలుగులు రావాలంటే కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేయాలని ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం గొల్లపల్లి మండలం ఆత్మకూరు, దమ్మన్నపేట, లక్ష్మీపూర్, భీంరాజ్ పల్లే, గొల్లపెల్లి, శ్రీ రాములపల్లి, గ్రామాల్లో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం లో భాగంగా ఆయన స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయా గ్రామాలకు వచ్చిన లక్ష్మణ్ కుమార్ కు స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు డప్పు చప్పులతో మహిళలు బతుకమ్మలతో ఘన స్వాగతం పలికారు. లక్ష్మణ్ కుమార్ కు ఆయా గ్రామాల్లో అడుగడుగునా జనం నీరాజనాలు పలికారు. భారీ ఎత్తున మహిళలు గ్రామస్తులు ఎండను సైతం లెక్కచేయకుండా ఆయన కోసం గంటల తరబడి ఎదురు చూసి ఆయన ప్రసంగాన్ని ఆసక్తిగా ఆలకించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ ఆయ గ్రామాల్లో మాట్లాడుతూ.... పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించి అధికార దర్పానికే పరిమితమయ్యారని, ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. దళితులకు మూడెకరాల భూమి ఊసే లేదని, దళిత, బిసి బందులు తమ అనుయాయులకే ఇచ్చి అర్హులకు మొండి చేయి చూపారని విమర్శించారు. ఇప్పటికీ ఇందిరమ్మ ఇల్లు లేని ఊరు లేదని ,డబ్బులు బెడ్ రూమ్లు ఉన్న ఊర్లు ఎన్నో చెప్పాలని మంత్రి కొప్పుల ఈశ్వర్ ను ప్రశ్నించారు. రైతులు చచ్చిపోయాక ఇచ్చే రైతు బీమా పథకం కావాలో లేదా రైతు బతికుండగా వచ్చే పంట బీమా పథకం కావాలో తేల్చుకోవాలి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పార్టీ మేనిఫెస్టో అయినా ఆ గ్యారెంటీ పథకాలను తప్పకుండా అమలు చేస్తామని పేర్కొంటూ ఆరు గ్యారెంటీ పథకాల గూర్చి ప్రజలకు వివరించారు. సబ్బండ వర్గాల ప్రజల సంక్షేమం కోసం సంపూర్ణ అభివృద్ధికి పాటు పాడేది కేవలం కాంగ్రెస్ తను మూడుసార్లు ఎన్నికల్లో ఓటమి చెందినప్పటికీ ధర్మపురి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంలో తన వంతు కృషి చేస్తున్నానని పేర్కొన్నారు. తనకు ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వాలంటూ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్, కర్ణాటక రాష్ట్రంలోని రాయచూర్ ఎమ్మెల్యే ఆర్.బసవన్న గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రశేఖర రావు, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు నిశాంత్ రెడ్డి , యూత్ అధ్యక్షుడు తిరుపతి, గురజాల బుచ్చిరెడ్డి, కచ్చు మల్లయ్య, చెవుల మద్ది హన్మండ్లు, రంగు శ్రీనివాస్, ఆయా గ్రామాల పార్టీ స్థానిక ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## మెట్ పల్లి పట్టణంలో బిజెపి ధర్మపురి అరవింద్ కార్నర్ సభలు



**మెట్ పల్లి నవంబర్ 21 (ప్రజామంటలు):** మెట్ పల్లి లో బిజెపి పార్టీ కార్నర్ మీటింగ్ పట్టణంలో 11,12,22,23,24 వార్డు ప్రజలతో బోయవాడ, చావిడి, చైతన్య నగర్, మున్నూరు కాపు సంఘం వద్ద జరిగింది. బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కార్నర్ సభ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బిజెపి పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తొమ్మిదేళ్ల పాలనలో ప్రజలను మోసం చేసి కుటుంబ పాలన చేశారని ప్రజల ఆస్తులు దోసుకున్నారని కోరుట్ల నియోజకవర్గం అభివృద్ధి తానే చేశానని ప్రగల్భాలు పలుకుతున్న ఎమ్మెల్యే చేసింది ఏదో చెప్పాలని షుగర్ ఫ్యాక్టరీ తెరిపించలేని ఎమ్మెల్యే అభివృద్ధి చేశారంటే ఎవరు నమ్ముతారని వారిని తక్షణమే ఇంటికి పంపి పని 30 తేదీ రోజు ప్రజల చేతిలో ఆయుధంగా ఓటు ద్వారా తెలంగాణ వ్యతిరేకి కెసిఆర్ కుటుంబ పాలనను తరిమి కొట్టాలని పువ్వు గుర్తుకు ఓటేసి గెలిపించాలని బిజెపి ప్రభుత్వం వచ్చితే పింఛన్లు పోతాయని అనే వారిని తరిమి తరిమి కొట్టాలని బిజెపి అధికారంలో వచ్చిన తర్వాత పింఛన్లు పెరుగుతాయి ఉద్యోగాలు వస్తాయి, అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షులు బొడ్ల రమేష్, చెట్ల పెల్లి సుఖేందర్ గౌడ్, మర్రి పోచయ్య, చెట్లపెల్లి మీనా, జక్కరి సుజాత, కుందన్, డాక్టర్ రఘు, ఆకుల లింగారెడ్డి, వడ్డేపల్లి శ్రీనివాస్, నరేందర్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ బూటకపు మాటలు నమ్మరు

### 24గంటల నాణ్యమైన విద్యుత్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే..

### కుర్చీ వేసుకుని కడుతునన్న గౌరవెల్లి ప్రాజెక్ట్ గతి ఏంది?

### వొడితల ఓటమి భయంతో కల్లబొల్లి మాటలు

### మిత్రపక్షాల అభ్యర్థి పొన్నం ప్రభాకర్ గెలుపు ఖాయం

### జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్

### సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మంద పవన్





**చిగురుమామిడి నవంబర్ 21 (ప్రజామంటలు):** బీఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీష్ ఓటమి చెందుతున్నారనే ఆక్రోశంతో మంత్రి హరీష్ రావు పసలేని ఆరోపణలు చేశారని చిగురుమామిడి సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్, నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మంద పవన్ మాట్లాడారు. అభివృద్ధి చేయడం చేతకాక కల్లబొల్లి మాటలతో మరోసారి మోసం చేయడానికే హరీష్ రావు వచ్చారని ఆరోపించారు. కుర్చీ వేసుకుని కడుతానన్న గౌరవెల్లి ప్రాజెక్ట్ ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. చిగురుమామిడి మండలంలో మీరు చేసిన అభివృద్ధి ఏమిటో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మండలంలో దళిత బంధు, బిసీ బంధు, డబుల్ బెడ్ రూం ఇండ్లు ఎంతమందికి ఇచ్చారో చెప్పాలని నిలదీశారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి నాగెల్లి లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి, సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని అశోక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి చిటుమల్ల రవీందర్, డిసిసి అధికారప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చాడ శ్రీధర్ రెడ్డి, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు షాబొద్దీన్, నాయకులు మాచమల్ల రమణయ్య, కానవేని శివ కుమార్, అనువోజు బాలకృష్ణ చారి, తదితరులు పాల్గొన్నారు.

## పద్మారావు కు మద్దతు తెలిపిన గౌడ సంఘం

### జూనియర్, డిగ్రీ కాలేజీలను ఏర్పాటు చేశారని కితాబు

### సంఘ సమావేశంలో ఏకగ్రీవ తీర్మాణం



**సికింద్రాబాద్ నవంబర్ 21 (ప్రజామంటలు):** డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీ ఆర్ ఎస్ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్ కు సికింద్రాబాద్ నియోజకవర్గ గౌడ సంఘం మద్దతు ప్రకటించింది. ఈ మేరకు తమ కార్యవర్గ సమావేశంలో ఆమోదించిన తీర్మాణం ప్రతిని సంఘం అధ్యకుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ మంగళవారం పద్మారావు గౌడ్ ను కలిసి అందించారు. సికింద్రాబాద్ లో ప్రభుత్వ జూనియర్ కాలేజి, డిగ్రీ కాలేజీ నూతన భవనాల ఏర్పాటు లాంటి అనేక అభివృద్ధి పనులు చేశారని, వివిద సంక్షేమ పథకాల ద్వారా పేద, మధ్య తరగతుల వారు, బీ సీ కులస్తులు విద్యాభ్యాసం చేసే అవకాశాన్ని పద్మారావు గౌడ్ కల్పించారని అన్నారు. అలాగే 24 ఇంటు 7 ప్రజల కష్ట సుఖాల్లో భాగస్వామ్యమవుతూ నిరంతరం అందుబాటులో ఉంటున్నందునే ఆయనకు బేషరతుగా మద్దతు తెలుపుతున్నామని గౌడ సంఘ నాయకులు స్పష్టం చేశారు. సంఘం నేతలు గంగాపురం ఆంజనేయులు గౌడ్, దుబ్బాక రాజేశ్వర్ గౌడ్, లింగం గౌడ్, నర్సయ్య గౌడ్, సురేష్ గౌడ్, కుమార స్వామి, మానస గౌడ్, రేణుక, బాలరాజ్ గౌడ్ పాల్గొన్నారు. తనకు మద్దతు ప్రకటించిన గౌడ సంఘం ప్రతినిధులకు పద్మారావు గౌడ్ ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. రాబోవు రోజుల్లో కూడా గౌడ కులాల సంక్షేమానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

## మెట్ పల్లి డిపో చౌరస్తా దగ్గర కార్నర్ మీటింగ్



**మెట్ పల్లి నవంబర్ 21 (ప్రజామంటలు):** మెట్ పల్లి లో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ మెట్పల్లి పట్టణంలో మూడు సెంటర్లలో ప్రచార కార్యక్రమం జరిగింది. మెట్ పల్లి పట్టణంలోని 1,2,3,15,25 వ వార్డులకు సంబందించిన ప్రచార కార్యక్రమంలో భాగంగా చావిడి రోడ్ లోని హెడ్ పోస్ట్ ఆఫీస్ దగ్గర కార్నర్ మీటింగ్ కార్యక్రమం జరిగింది 4,5,6,7,16,17 వ వార్డులకు సంబంధించిన ప్రచార కార్యక్రమంలో భాగంగా డిపో చౌరస్తా దగ్గర కార్నర్ మీటింగ్ కార్యక్రమం. మధ్యాహ్నం 12:00 గ లకు 14,19,21,23 వ వార్డులకు సంబంధించిన ప్రచార భాగంగా గోల హనుమాన్ గుడి దగ్గర కార్యక్రమం జరగగా గత పాలకవర్గం చేసిన అభివృద్ధిని చూడండని అలాగే 9 సంవత్సరాల తెలంగాణ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను చూడాలని చూసి తెలంగాణ ప్రభుత్వానికి ఓటు వేసి మరోసారి కోరుట్ల నియోజకవర్గంలో తనయుడు కల్వకుంట సంజయ్ కి ఓటు వేసి గెలిపించాలని మూడోసారి ముచ్చటగా సీఎం కేసీఆర్ ని ముఖ్యమంత్రిగా చేయాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ప్రజలకు కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రానావేణి సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, కౌన్సిలర్లు, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 2 నుంచి ప్రో కబడ్డీ లీగ్

ప్రో కబడ్డీ లీగ్ 10వ సీజన్ ప్రారంభానికి ఇంకా రెండు వారాలు కూడా లేదు. ఈ కబడ్డీ టోర్నీ డిసెంబర్ 2న ప్రారంభం కానుంది. ఈ సీజన్ ఆరంభ మ్యాచ్ గుజరాత్ జెయింట్స్, తెలుగు టైటాన్స్ మధ్య జరగనుంది. ఈ మ్యాచ్ అహ్మదాబాద్‌లోని 'ది ఎరీనా బై ట్రాన్స్‌స్టాడియా'లో జరగనుంది. ఈ సీజన్‌లో లీగ్ దశలో 12 జట్ల మధ్య మొత్తం 132 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ పోటీ డిసెంబర్ 2 నుంచి ప్రారంభమై వచ్చే ఏడాది ఫిబ్రవరి 21 వరకు కొనసాగుతుంది. అంటే మూడు నెలల పాటు కబడ్డీ కూతలతో దేశం మార్మోగనుంది. ఈ మ్యాచ్‌లన్నీ 12 నగరాల్లో జరగనున్నాయి. అన్ని బృందాలు ఒక్కో నగరంలో తలో 6 రోజుల పాటు ఉంటాయి. మొదటి 6 రోజులు అహ్మదాబాద్‌లో మ్యాచ్‌లు జరుగుతాయి. ఆపై బెంగళూరు, పూణే, చెన్నై, నోయిడా, ముంబై, జైపూర్, హైదరాబాద్, పాట్నా, ఆపై ఢిల్లీ, కోల్‌కతాలో గేమ్‌లు కొనసాగనున్నాయి. లీగ్ మ్యాచ్‌ల అనంతరం ప్లేఆఫ్‌లు, ఫైనల్ మ్యాచ్‌లు జరుగుతాయని, షెడ్యూల్‌ను తర్వాత వెల్లడిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈసారి ఒక రోజులో రెండు మ్యాచ్‌లకు మించి ఆడకూడదు. రెండు మ్యాచ్‌లు జరగాల్సిన రోజు మొదటి మ్యాచ్ రాత్రి 8 గంటలకు, రెండో మ్యాచ్ రాత్రి 9 గంటలకు ప్రారంభమవుతుంది. ప్రతి ఆరు రోజుల తర్వాత విశ్రాంతి రోజు ఉంటుంది. అన్ని జట్లు ఒక నగరం నుంచి మరొక నగరానికి మారడమే దీనికి కారణం. కబడ్డీ ప్రేమికులు ఈ మ్యాచ్‌లను స్టేడియానికి వెళ్లి చూడటమే కాకుండా ఇంట్లో టీవీలోనూ, యాప్‌లో ప్రత్యక్షంగా వీక్షించగలరు. స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ఛానెల్‌లలో ప్రో కబడ్డీ మ్యాచ్‌ల ప్రత్యక్ష ప్రసారం కానున్నాయి. అదే సమయంలో, డిస్నీ ం హాట్ స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం అందుబాటులో ఉంటుంది.




## జువ్వాడిని ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన సతీమణి ప్రచారం

**మెట్ పల్లి నవంబర్ 21 (ప్రజామంటలు):** మెట్ పల్లి లో 19, 21వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జువ్వాడి నర్సింగ్ రావు సతీమణి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగారావు ని ఎమ్మెల్యే గా గెలిపించాలని ప్రచారం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.... గత 9 సంవత్సరాలుగా తెలంగాణ పాలన అవినీతి పాలన చేశారని దొంగల దోపిడి దారుల తెలంగాణ పాలన మారిందని అభివృద్ధి చేసింది ఏమీ లేదని వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే. కోరుట్ల నియోజకవర్గం జువ్వాడి నర్సింగారావు ని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, మాజీ కౌన్సిలర్ జెట్టి లక్ష్మి, లక్ష్మణ్ నాయకులు మహిళలు పాల్గొన్నారు.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com